నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
శనివారం
05 అక్టోబరు
2024
పేజీలు 8
గుంటూరు
పల్నాడు




## రాజధానిని కలుపుకుంటూ
# ఎన్‌హెచ్ 16 నిర్మాణం



### మెరుగైన రవాణా సేవలకు ప్రణాళిక
### రహదారులపై అధికారులతో పెమ్మసాని సమీక్ష

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో:** రాజధాని అమరావతిని కలుపుకొంటూ జాతీయ రహదారి విస్తరణకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) రూపొందించిన ప్రణాళికతో మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. రాజధాని అమరావతిని కలుపుకొంటూ జాతీయ రహదారి విస్తరణకు నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్‌ఏఐ) రూపొందించిన ప్రణాళికతో మెరుగైన రవాణా సేవలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. గుంటూరు కలెక్టరేట్‌లో గురువారం జాతీయ రహదారుల పనులపై అధికారులతో మంత్రి సమీక్షించారు. కృష్ణా, గుంటూరు జిల్లాలను కలిపే హైవే-16 అభివృద్ధి ప్రణాళిక బాగుందని కితాబిచ్చారు. వినుకొండ - గుంటూరులి రెండు లైన్ల మార్గాన్ని 4 లైన్లుగా విస్తరించి మరో 25 కిలోమీటర్లు పొడిగిస్తూ, రాజధాని అమరావతిని తాకేలా ప్రణాళిక రూపొందిందని తెలపారు. ఈ జాతీయ రహదారి రాజధాని ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడుతుందని తెలిపారు. గుంటూరుకు మరో ఔటర్ రింగ్ రోడ్డులా మారుతుందని, దీన్ని పూర్తిగా ఎన్‌హెచ్‌ఏఐ నిర్మిస్తుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున భూసేకరణ, విద్యుత్తు తదితర పనులు వెంటనే చేపట్టాలని సూచించారు. రెండు సంవత్సరాల్లో హైవే నిర్మాణం పూర్తవుతుందని ఆయన వివరించారు. ఈ సమీక్షలో కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్యేలు ధూళిపాళ్ల నరేంద్ర కుమార్, బూర్ల రామాంజనేయులు పాల్గొన్నారు.

3లో

## విస్తరణ దిశగా సంగం డైరీ: చైర్మన్ ధూళిపాళ్ల




**పొన్నూరు మేజర్ న్యూస్:** సంగం డైరీ పాల సేకరణ, ఉత్పత్తులను ఇతర రాష్ట్రాలకు విస్తరించడం ద్వారా పురోభివృద్ధి సాధిస్తుందని సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ పేర్కొన్నారు.సంగం డైరీ వార్షిక సర్వసభ్య సమావేశం వడ్లమూడిలోని సంగం డెయిరీలో శుక్రవారం జరిగింది. ఈ కార్యక్రమంలోచైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ2023-24 ఆర్థిక సంవత్సరంలో కార్యకలాపాల ద్వారా సంగం డెయిరీ ఆదాయం రూ.1877.70 కోట్లు మరియు పన్నుకు ముందు లాభం రూ. రూ.1601.90 మరియు రూ. 11.16 కోట్లు వరుసగా టర్నోవర్ వృద్ధిలో 17.21% పెరుగుదల నమోదు చేసిందని ఆయన పేర్కొన్నారు.కంపెనీ నికర లాభం రూ.8.88 కోట్లు. సాధించిందని ఈ సంవత్సరం, టర్నోవర్ సంగం డెయిరీ పరంగా సహకార ఉత్పత్తిదారుల కంపెనీలలో ఆంధ్ర ప్రదేశ్ & తెలంగాణా రాష్ట్రాలలో మొదటి స్థానంలో ఉందని ఆయన హర్షం వ్యక్తం చేశారు.గత ఏడాదితో పోలిస్తే 15,96,24,040 లీటర్ల సంగమ్ బ్రాండ్ పాలను విక్రయించి, పాల విక్రయాల్లో 6.81%, పెరుగు 15.35% వృద్ధిని నమోదు చేసిందని

మిగతా 3లో..

# జగన్మాతకు జననీరాజనం



**గుంటూరు( సాంస్కృతికం) మేజర్ న్యూస్:** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాల సందర్భంగా 2వ రోజు శుక్రవారం నగరంలోని పలు ఆలయాలలో అమ్మవారికి వివిధ రూపాలలో అలంకరణ నిర్వహించారు విద్యుత్ దీప కాంతుల నడుమ అమ్మవారి అలంకరణ దేదీప్యంగా భక్తులకు దర్శనమిచ్చింది . స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి ఆలయ%శీ%లో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు అర్చనలు హంస వాహనా రూపంలో అలంకరణ జరిగాయి. గణపతి పూజ, కుమారి పూజ, సువాసి పూజ, సుహాసినిచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగాయి. ప్రయాగ అనసూయ శాస్త్రీయ సంగీత కచేరి జరిగింది కార్యక్రమాలను ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరి ప్రసాదరావు శ్యాంసుందర్లు పర్యవేక్షించారు. స్థానిక బృందావన్ గార్డెన్ శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారికి విశేషఅభిషేకాలు, అర్చనలు అమ్మవారికి శ్రీ కామాక్షి దేవిగా అలంకరణ చేశారు ఇమ్మడి అంజనేయ దేవి భక్తి సంగీత విభావరి నిర్వహించారు. కార్యక్రమాలను ఆలయ కమిటీ అధ్యక్షులు సిహెచ్ మస్తానయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు. స్థానిక విద్యానగర్ శ్రీ సాయినాధుని సన్నిధానంలో దసరా మహోత్సవాల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అనంతరం అమ్మవారిని గాయత్రి దేవి గా అలంకరణ చేశారు కార్యక్రమాలను ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షుడు య డ్లపాటి అశోక్ కుమార్ పర్యవేక్షించారు. స్థానిక మారుతీ నగర్ మారుతీ దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, గోపూజ,సువాసిని పూజ అమ్మవారిని బాలా శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరించారు. పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమాన్ని ఆలయ కమిటీ కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్ పర్యవేక్షించారు. స్థానిక అరండల్ పేట అష్టలక్ష్మి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు పూజలు అనంతరం అమ్మవారిని అన్నపూర్ణ దేవిగా అలంకరించారు సుహాసినిలచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగింది. విశేష సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

## గాయత్రి దేవి అలంకరణలో శ్రీ మహంకాళి అమ్మవారు



**దుగ్గిరాల ,మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల పరిధిలోని కంఠంరాజు కొండూరు గ్రామంలో గల శ్రీ మహంకాళి అమ్మవారు శుక్రవారం శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకి దర్శనమిచ్చారు .దసరా నవరాత్రుల సందర్భంగా శ్రీ మహంకాళి అమ్మవారిని ఆలయ పూజారులు గాయత్రి దేవిగా అలంకరణ చేయడం తో భక్తులకి దర్శనమిచ్చారు .భక్తులు ,,మహిళలు, ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## రోటరీ క్లబ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు మోటివేషన్ ప్రోగ్రాం

**పొన్నూరు మేజర్ న్యూస్:** విద్యార్థులు ఇష్టంగా చదివితే ఎంత పెద్ద టార్గెట్ అయినా తేలికగా పూర్తి చేయగలరని ఇంపాక్ట్ మోటివేషన్ స్పీకర్ కొల్లా శ్రీనివాసరావు పేర్కొన్నారు. రోటరీ క్లబ్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో బేసిక్ ఎడ్యుకేషన్ అండ్ లిటరసీ కార్యక్రమంలో భాగంగా పాజిటివ్ ఇంపాక్ట్ ఆన్ మోటివేషన్ కార్యక్రమం స్థానిక జిల్లా నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు 8 ,9 ,10 విద్యార్థులకు శుక్రవారం నిర్వహించటం జరిగింది . ఈ కార్యక్రమంలోపాజిటివ్ ఇంపాక్ట్ ఆన్ మోటివేషన్ ట్రైనర్స్ అయిన కొల్లా శ్రీనివాసరావు, బి సాంబయ్య జె .వరబాబు లు విద్యార్థులకు మోటివేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. రోటరీ క్లబ్ ఆఫ్ పొన్నూరు అధ్యక్షులు డాక్టర్ రవి రాకేష్ దేవ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు విద్యను కష్టంగా కన్నా ఇష్టంగా చదివితే అర్థం చేసుకోవచ్చు అన్నారు. రోటరీ క్లబ్ పొన్నూరు కార్యదర్శి ఎన్ బాలకృష్ణ, సీనియర్ సభ్యులు పాములపాటి రవీంద్రనాథ్, ఎన్ మేఘనాథ్, కె .రామకృష్ణ, శివరామకృష్ణ ,జిఎంఎస్ గుప్తా, శ్రీనివాస్, బి. రామారావు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం డిమాండ్..



దుగ్గిరాల ,మేజర్ న్యూస్ అఖిల భారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం పిలుపుమేరకు రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని శుక్రవారం డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకం పని దినాలను 200 రోజుకు పెంచాలని, రోజువారి వేతనం 500 రూపాయలు ఇవ్వాలని, అడిగిన వారందరికీ జాబ్ కార్డులు ఇవ్వాలని, వర్షాలకు నష్టపోయిన రైతులు నష్టపరిహారం అందించాలని, సూపర్ సెక్స్ హామీలను నెరవేర్చాలని అఖిలభారత వ్యవసాయ గ్రామీణ కార్మిక సంఘం జాతీయ సమితి సభ్యుడు సిపిఐ ఎంఎల్ లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు లోకం భాస్కర రావు దుగ్గిరాల గ్రామపంచాయతీ కార్యదర్శి కివినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో. లోకం భాస్కర రావు తో పాటు పలువురు పాల్గొన్నారు.

## శాంకరి మాత ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు



**లాలుపురం(గుంటూరు రూరల్) మేజర్ న్యూస్:** గుంటూరు రూరల్ మండలం లాలుపురం గ్రామంలోని శ్రీ శాంకరి సమేత సిద్ధి గణపతి, శిరిడి సాయిబాబా ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈ సందర్భంగా ప్రతిరోజు అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకారాలను ఏర్పాటు చేస్తున్నారు. ఉదయం దంపతులచే పూజా కార్యక్రమం, సాయంత్రం సుహాసినిలచే సామూహిక కుంకుమార్చన అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తున్నారు. అమ్మవారి విగ్రహాన్ని ఆలయ కమిటీ సభ్యులు గనిమిశెట్టి సురేష్ బాబు ఉదారంగా అందించారు. ఆలయం కమిటీ సభ్యులు తోట శివశంకరరావు, మిద్దెం పవన్ కుమార్, ఆళ్ళ వీరభద్రరావు, బిళ్ళ సాయిబాబు, తోట శ్రీనివాసరావు, మేడా రామారావు పర్యవేక్షిస్తున్నారు.

## కొత్తపల్లి ఉదయలక్ష్మీ జ్ఞాపకార్థం వృద్ధాశ్రమానికి ఆర్థిక సహాయం



**పొన్నూరు మేజర్ న్యూస్:** ఇటీవల మృతిచెందిన తన సతీమణి కొత్తపల్లి ఉదయలక్ష్మీ జ్ఞాపకార్థం పుట్టినరోజు సందర్భంగా కొత్తపల్లి లెనిన్ రాజన్ శుక్రవారం వృద్ధాశ్రమంలో ఆర్థిక సహాయంతో పాటు వృద్దులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన సతీమణి హఠాన్మరణం తనను తన కుటుంబాన్ని కలచివేసిందని ఈ క్రమంలోనే అనాథలకు తమ వంతు అండగా ఉండాలన్న నిర్ణయం తీసుకోవటం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో పొన్నూరు మండల పరిధిలోని కసుకర్రు గ్రామంలోని అమ్మ సేవా నిలయంలోని వృద్దులకు పండ్లు, ఆశ్రమ నిర్వహణకు ఐదు వేల రూపాయల నగదును తన భార్య కొత్తపల్లి ఉదయలక్ష్మీ జ్ఞాపకార్థం తన కుమార్తెతో కలిసి అందించటం జరిగిందని తెలిపారు. లెనిన్ రాజన్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వారంలో రాజధాని అసైన్డ్ రైతులకు కౌలు..



**తుళ్లూరు మేజర్ న్యూస్** రాజధాని అమరావతి లోని అసైన్డ్ రైతుల ఖాతాలోకి వారంలోగా కౌలు సొమ్ము జమ చేయడం జరుగుతుందని సి ఆర్ డి ఎ అదనపు కమీషనర్ జి సూర్య సాయి ప్రవీణ్ చంద్ చెప్పారు.శుక్రవారం రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరు సి ఆర్ డి ఎ ప్రాంతీయ కార్యాలయంలో గ్రీవెన్స్ డే జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అసైన్డ్ రైతులు సి ఆర్ డి ఎ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు.మూడేళ్ళుగా పెండింగ్ లో ఉన్న కౌలు చెల్లించాలని నినాదాలు చేశారు.వ్యవసాయ పనులు లేక, ఉపాధి కరువై తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. అనంతరం సిపిఎం నాయకులు ఎం రవి,ఎం భాగ్యరాజు,పేరం బాబురావు,అసైన్డ్ రైతులు గ్రీవెన్స్ లో అదనపు కమీషనర్ కు వినతిపత్రం అందజేశారు.అసైన్డ్ రైతుల కౌలు విషయమై సిపిఎం రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పలుమార్లు సి ఆర్ డి ఎ కమీషనర్ ను కలిసి విన్నవించామని,మూడేళ్ళుగా కౌలు అందక అసైన్డ్ రైతులు ఆందోళనగా ఉన్నారని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అదనపు కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా అదనపు కమీషనర్ మాట్లాడుతూ,రాజధానిలో మొత్తం 3,139 మంది అసైన్డ్ రైతుల్లో 50 శాతం రైతులకు కౌలు చెల్లింపు నిమిత్తం రూ 22 కోట్ల బిల్లులను సిఎఫ్ ఎంఎస్ లో అప్ లోడ్ చేయడం జరిగిందని చెప్పారు. వారం రోజుల్లో కౌలు సొమ్ము అసైన్డ్ రైతుల ఖాతాల్లో జమ అవుతుందన్నారు. సిపిఎం నాయకులు షేక్ జానీ,కుంభా వెంకటేశ్వర్లు,పి వెంకటేశ్వర్లు,అమరావతి దళిత, బహుజన జెఏసి నాయకులు చిలకా బసవయ్య,మేరిగ నాగేశ్వరరావు, అసైన్డ్ రైతులు లాం ప్రసాద్,మేరిగ రాజా, నేలపాటి పాపమ్మ, కంతేటి నాగేంద్రం, బేతు బెనర్జీ, మేరిగ శౌరి పాల్గొన్నారు.

# దుగ్గిరాల ఎంపీడీవో గా.బాధ్యతలు తీసుకున్న ఏ.శ్రీనివాసరావు



**దుగ్గిరాల మేజర్ న్యూస్:** దుగ్గిరాల మండల ఎంపీడీవోగా ఏ .శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతల ను. తీసుకున్నారు. దుగ్గిరాల మండలంనకు బదిలీపై వచ్చిన ఈవోపీఆర్డీ కె. జవహర్ లాల్ నెహ్రూ, కార్యాలయం సూపర్ నిండెంట్ చంద్రమోహన్, డ్వాక్రా ఏపిఎం సురేష్ ,పంచాయతీరాజ్ హౌసింగ్ ఏఈలు సుబ్బారావు, గోవర్ధన్, పలువురు పంచాయతీ కార్యదర్శిలు నేడు బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది వచ్చిన అధికారులకు పుష్పగుచ్చాలను అందించి స్వాగతం పలికారు. అనంతరం సమావేశ మందిరంలో పంచాయతీ కార్యదర్శులతో. ఎంపీడీవో శ్రీనివాసరావు, జవహర్ లాల్ నెహ్రూ, చంద్రమోహన్ పి .శ్రీనివాసరావు సమావేశమై నూతనంగా బదిలీపై వచ్చిన వారితో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామస్థాయిలో స్కిల్ డెవలప్ మెంట్ సర్వే సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు .రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంను హైలెట్ గా తీసుకోవడం జరిగిందని ముఖ్యంగా నిరుద్యోగ యువకులకు స్కిల్ డెవలప్మెంట్ సర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు .మరో 10 రోజుల్లో ఈ సర్వే ని పూర్తి చేస్తామని గ్రామాల్లో సచివాలయ, డ్వాక్రా సిబ్బందిచే సర్వే నిర్వహిస్తామన్నారు .అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు వర్తింప చేయడం జరుగుతుందన్నారు. మండల గ్రామాల్లో మౌలిక సదుపాయాలపై నిధులను సమకూర్చి పనులను వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందన్నారు. దుగ్గిరాల పంచాయతీ కార్యదర్శి వివేకానంద ,పెనుమూలి పంచాయతీ సెక్రెటరీ వెంకట్రావు, పెద కొండూరుపంచాయతీ సెక్రటరీ వెంకటేశ్వరరావు ,మోరంపూడి పంచాయతీ సెక్రెటరీ నరేంద్ర తోపాటు పలువురు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతో పాటు మానసిక ఉల్లాసము ముఖ్యమే

- ర్యాంకులతోపాటు క్రీడలకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయం
- శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడాలు పోటీలు ప్రారంభించిన ఎమ్మెల్యే నసీర్



**గుంటూరు ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్:** దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య విద్యాసంస్థలు మూడు రోజుల పాటు స్పోర్ట్స్ మీట్ ను నగరంలో ప్రముఖ క్రీడామైదానాలలో నిర్వహిస్తున్నారు. గుంటూరు తూర్పు యమ్ ఎల్ ఏ మహ్మద్ నసీర్ ఆహ్మద్ శుక్రరవారం ఈ ఆటల పోటీలను అధికారికంగా బిఆర్ స్టేడియంలో జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే నజీర్ మాట్లడుతూ ఎప్పుడూ చదువుల ర్యాంకులతో ముందుండే శ్రీ చైతన్య విద్యాసంస్థలు క్రీడా పోటీల్లో కూడా ముందు నిలవాలన్నారు శ్రీ చైతన్య ఆధ్వర్యంలో క్రికెట్, షటిల్, వాలి బాల్ , కాబాడి, కోకో, 100 మీటర్ల పరుగు పోటీలతోపాటు , త్రో బాల్ మొదలగు ఆటాలు ఆడిస్తు విద్యతో పాటు విద్యార్థులలో వున్న ఆత్మసైర్యాన్ని నింపి అన్ని విద్యా సంస్థలకు ఆదర్శంగా నిలిచారని పేర్కొన్నారు. విద్యార్థులు స్పోర్ట్స్, స్కిల్స్, స్టడీస్ ను దృష్టిలో ఉంచుకొనిముందుకు కొనసాగాలన్నారు. విద్యాసంస్థ ర్యాంకులతో పాటు ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం చాలా గోప్ప విషయంగా బావిస్తూ యాజమాన్యాన్ని అభినందిచారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఏజియమ్ ఈమని దుర్గా ప్రసాద్ మాట్లడుతూ స్పోర్ట్స్ మీట్ లో జరిగే పలు క్రీడలు గెలుపు ఓటములను సమానముగా బావించె విధంగా పిల్లులు ఆత్మసైర్యాన్ని నింపటానికి ఈ క్రీడలు దోహదపడతాయి అన్నారు. విద్య తో పాటు మానసికొల్లాసము ముత్యమేనని, ర్యాంకులతో పాటు ఆటపాటలకు తాము ప్రాధాన్యం ఇస్తున్నామని దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. దసరా పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ చైతన్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో మూడు రోజులపాటు ప్రధానమైన ఆటల పోటీలు (స్పోర్ట్స్ మీట్ ) నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆక్టోబర్ 4, 5, 6 తేదిలలో ఇంటర్ గేమ్స్, స్పోర్ట్స్ ఎల్ యమ్ స్కూలు, శ్రీ చైతన్య టెక్నో స్కూలు బృందవాన్ గార్డెన్స్, బి ఆర్ స్టేడియమ్ లో జరుగుతున్నాయి.280 జట్లు క్రికెట్ పోటీల్లో పాల్గొంటున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ లు మీరావలి, చిష్టి,ఆశోక్, శేఖర్ , ఏఐయస్ఫ్ జిల్లా కార్యదర్శి నాసర్జి, యన్ యస్ యు ఐ ప్రసిడెంట్ కరీఫ్ జోనల్ ప్రిన్సిపాల్ కిషోర్, సాయి, తదితరులు పాల్గోన్నారు.

## దుగ్గిరాల పంచాయతీ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన వివేకానంద.



**దుగ్గిరాల, మేజర్ న్యూస్** దుగ్గిరాల మండలం దుగ్గిరాల గ్రామ పంచాయతీ సెక్రెటరీ గా వివేకానంద శుక్రవారం బాధ్యతలను చేపట్టారు . వేమూరు గ్రామ పంచాయతీ సెక్రెటరీగా పని చేస్తూ బదిలీపై దుగ్గిరాల గ్రామపంచాయతీ కార్యదర్శిగా బాధ్యతలను తీసుకున్నారు. పంచాయితీ సిబ్బంది పుష్పగుచ్చాలతో స్వాగతం పలికి అభినందనలు తెలిపారు.

## ఇసుక కొరతను తీర్చాలి



**దుగ్గిరాల, మేజర్ న్యూస్.** రాష్ట్ర ప్రభుత్వం ఉచిత ఇసుక కొరతను తీర్చిపేద మధ్యతరగతి ప్రజలందరికీ అందుబాటులోకి తీసుకురావాలని కోరుతూ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు హాజరై మాట్లాడుతూ టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉచిత ఇసుక ఇస్తామని హామీ ఇచ్చారని ఆచరణలో అమలు జరగడం లేదన్నారు .గత ప్రభుత్వం మాదిరిగానే ఇసుక మాఫియా ఈ ప్రభుత్వ కాలంలో కూడా ప్రజలకు అందుబాటులోకి లేకుండా ఇసుకను అధిక ధరలకు అమ్ముతున్నారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి.అక్రమ ఇసుకను అరికట్టి పేద ప్రజలకు ఉచిత ఇసుకను అందుబాటులోకి తీసుకువచ్చి పేద ప్రజల కష్టాల్ని తీర్చాలని కోరారు. అనంతరం తాసిల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు .ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, స్టాలిన్, వై బ్రహ్మేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## అలరించిన భక్తి సంగీత విభావరి



**గుంటూరు( సాంస్కృతిక0) మేజర్ న్యూస్ :** స్థానిక డొంక రోడ్ లోని బృందావన క్షేత్రంలో స్వరరాగ సుధా ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన భక్తి సంగీత విభావరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. గాయకుడు కేవీ సాయిబాబా శర్మ బృందం తమ గాత్రధారణలో పలు భక్తి గీతాలు శ్రావ్యంగా ఆలపించారు. కీబోర్డుపై ఎం రామకృష్ణ శర్మ తబలపై షణ్ముఖ శర్మ వాయిద్య సహకార అందించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కార్యదర్శి జగన్నాథరావు కళాకారులను ఘనంగా సత్కరించారు

## గాయత్రిదేవి గా దర్శనమిచ్చిన జగన్మాత



**తెనాలి టౌన్ న్యూస్ :** దసరా ఉత్సవాల్లో భాగంగా, జగన్మాత, కనకదుర్గాదేవి, 3రోజు గాయత్రిదేవి గా దర్శనమిచ్చారు.స్థానిక మారీస్ పేట లోని, చంద్రమౌళీశ్వరస్వామి వారి దేవస్థానం నందు శుక్రవారం ఉదయాన్నే, అమ్మవారికి, గాయత్రి దేవిగా అలంకారం నిర్వహించి, ప్రత్యేక అర్చన గావించినారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు, పెద్ద సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు.

## కార్మికసంక్షేమ బోర్డు ను, పునరుద్ధరించాలిసిపిఎం




**తెనాలి టౌన్ న్యూస్ :** సీపీఎం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఇసుకను అందు బాటులో ఉంచాలని కోరుతూ స్థానిక సీపీఎం తెనాలి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో గాంధీ చౌక్ సెంటర్ నుండి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ లో ప్రభుత్వం ఇసుక పై ఇచ్చిన హామీలు అమలు చేయాలని, భవన్ నిర్మాణ కార్మికులు కు పని కల్పించాలని, సంక్షేమ బోర్డు ను పున రుద్ధ రించాలని, మల్టిపల్ స్టోరేజ్ పాయింట్స్ ఏ ఆర్పాటు చేయాలని సీపీఎం వర్థిల్లాలి అని నినాదాలు చేశారు.స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం లో వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భముగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ వినతి పత్రం లో ఉన్న అంశాలను ప్రభుత్వ దృష్టికి తెస్తా మని, సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ధర్నా ను ఉద్దేశించి సీపీఎం తెనాలి ఏరియా కమిటీ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడుతూ, నిర్మాణ పనులకు ఇసుక కీలకమైందని, ఇసుక నిరంతరం అందు బాటులో వుంటే, నిర్మాణ కార్యక్రమాలు సజావుగా జరుగు తాయని చెప్పారు. 13రకాల భవన నిర్మాణ కార్మికుల కు రోజు పని దొరుకు తుంది అని చెప్పారు. సిమెంట్, స్టీల్, టైల్స్, వుడ్, గ్లాస్, చిప్స్, విద్యుత్ పరికరాలు, ప్లంబింగ్, శానిటరీ, వాటి ఫిక్సింగ్ పరికరాలకు డిమాండ్ బాగా పెరుగు తుంది అని, వాడకం పెరిగి దానివలన ఉత్పత్తి పెరుగుతుంది అని చెప్పారు. వినియోగం పెరగడం వలన ఉపాధి అవకాశాలు పెరుగు తాయి అని చెప్పారు. ప్రభుత్వాలకు ఆదాయం పెరుగు తుందనీ చెప్పారు. అన్నీ వర్గాలకు ఆదాయం మరియు కొను గోలు శక్తి పెరిగి దేశ రాష్ట్ర ఆదాయాలు మరియు ఎకానమీ అభి వృద్ధి చెందుతుందని చెప్పారు. కీలకమైన ఇసుకను రెండు రకాలుగా అందు బాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. నదీ గర్భం నుంచి వచ్చే ఇసుక తో పాటు రాక్ సాండ్ ను కూడా అందుబాటులో తేవాలని సూచించారు. భవన నిర్మాణ కార్మికుల కోసం 1996లో పార్లమెంట్ చేసిన చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఆ చట్టం లోని సెక్షన్ బి18ప్రకారం వర్కర్స్ వెల్ఫేర్ బోర్డు పునరుద్ధ రించాలనీ కోరారు.తాపీ కార్మిక సంఘం తెనాలి డివిజన్ కమిటీ కార్య దర్శి, ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇసుక లేనందు వల్ల కార్మికులకు పని దొరకటం లేదు అని అప్పులు చేసి బ్రతుకు తున్నరని చెప్పారు. ప్రభుత్వం వారిని ఆదుకోవాలని, లేక పోతే పస్తులు వుండ వలసిన అవసరం ఉంది అని చెప్పారు. సిఐటీయూ నాయకులు, షేక్.హుస్సేన్ వలి మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటి కైన స్పందించి ఇసుకను మాఫియా నుండి ప్రజలకు సరఫరా చేయాలని కోరారు.ఈ కార్య క్రమం లో షేక్.ఫకీర్ అహ్మద్, భూపతి కృష్ణయ్య, ఆనం దుర్గారావు, రెడ్డి సాయి కుమార్,షేక్.జహుల్దీన్, శెట్టి యే శోభ,టీ.అబ్రహం, వెంకట్, దాసు, యేసు పాదం, షేక్.జహరుద్దీన్, అంకమ్మ,ఎం.వెంకటేశ్వర్లు,ఎన్.రాజ్య లక్ష్మి,వై.ఈశ్వరి పాల్గొన్నారు.

## విస్తరణ దిశగా సంగం డైరీ: చైర్మన్ ధూళిపాళ్ల

(మొదటిపేజీ తరువాయి)

ఆయన పేర్కొన్నారు.ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ ప్రమాణాల ప్రకారం వెన్న మరియు నెయ్యిలో కల్తీని విశ్లేషించడా నికి మా నాణ్యమైన ల్యాబ్ లో అధిక పనితీరు గల లిక్విడ్ క్రోమాటోగ్రఫీ ( హెచ్ పి ఎల్ సి ) మరియు గ్యాస్ క్రోమాటోగ్రఫీ (జిసి) ఉన్నాయన్నారు. మా వినియోగదారులకు సురక్షితమైన ఉత్పత్తులను అందించడానికి మేము కట్టుబడి ఉన్నామని ఆయన హామీ ఇచ్చారు.గత సంవత్సరంతో పోల్చితే గేదె పాల సేకరణలో 13.71% మరియు ఆవు పాలలో 35.48% పెరుగుదల నమోదు చేశామని ఆయన పేర్కొన్నారు.వివిధ ప్రదేశాలలో ఎం సి సి / బి ఎం సి ఇన్స్టాల్ చేయడం ద్వారా, కంపెనీ మొత్తం 50 బి ఎం సి/ఎం సి సి ద్వారా 9,63,000 లీటర్లను నిర్వహించ గలదన్నారు. కంపెనీ పాల ఉత్పత్తిదారులకు 30,000 మిలియన్ టన్నుల పశువుల దాణాను సరఫరా చేసిందన్నారు.సంగం సీడ్ ప్రాజెక్ట పరిశోధనలో ఉన్న పంటలు – బియ్యం – పప్పులు – నల్ల శనగలు, పచ్చి శెనగలు – కూరగాయలు– ఓక్రా, టొమాట్, డోలిచోస్ మరియు మిర్చి 1.5 ఎల్ ఎల్ పి డి ప్రారంభ సామర్థ్యంతో మిర్యాలగూడలోని డెయిరీ త్వరలో ప్రారంభించబడుతుందన్నారు. ఇది నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, మహబూబ్నగర్ మరియు కర్నూలు జిల్లాల్లోని పట్టణాలకు వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. అధిక పాల ఉత్పత్తి సాధించిన రైతులను ఘనంగా సత్కరించడం జరిగింది. సంఘం డైరీ డైరెక్టర్లు పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రహదారులపై అధికారులతో పెమ్మసాని సమీక్ష

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని అన్ని రోడ్లకు యుద్ధప్రాతిపదికన ప్యాచ్ వర్క్ లు చేపట్టాలని, నగరంలో మెరుగైన పారిశుధ్యం కోసం టైం లైన్ పెట్టుకొని కృషి చేయాలని కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ గుంటూరు నగరపాలక సంస్థ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో గుంటూరు నగరపాలక సంస్థ అభివృద్ధి పనులపై కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్ర శేఖర్ జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి , శాసన మండలి సభ్యులు కె.ఎస్.లక్ష్మణ రావు , చంద్రగిరి ఏసురత్నం, గుంటూరు తూర్పు , ప్రత్తిపాడు శాసన సభ్యులు మహమ్మద్ నసీర్ అహ్మద్ , బుర్ల రామాంజనేయులు , నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు లతో కలసి గుంటూరు నగరంలో చేపట్టాల్సిన అభివృద్ధి, పారిశుధ్య పనులు, ప్రాజెక్ట్ లు, సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తొలుత నగరపాలక సంస్థ కమిషనర్ గుంటూరు నగర విస్తీర్ణం, జనాభా, ఇళ్లు, రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చర్యలు, ఆదాయ, వ్యయాలు, ఆయా విభాగాల సిబ్బంది, అధికారుల వారీగా ప్రస్తుత పరిస్థితి పై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా కేంద్ర గ్రామీణాభివృద్ధి మరియు కమ్యూనికేషన్స్ శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ నగర ప్రజలు ప్రధానంగా రోడ్ల మీద ఏర్పడిన గోతుల వలన తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, నగరంలోని రోడ్ల మరమత్తులను నగరపాలక సంస్థే పూర్తి స్థాయిలో చేపట్టాలన్నారు. అలాగే ఇక నుండి నూతనంగా రోడ్లు ఏర్పాట్లు చేసే అంశంపై ప్రత్యేకంగా క్వాలిటీ, నిర్దేశిత సమయంలోగా ఏమైనా సమస్య వచ్చినా సదరు కాంట్రాక్టరే చేపట్టేలా గైడ్ లైన్స్ సిద్ధం చేయాలన్నారు.

జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ గుంటూరు నగరంలో జిటిఎస్ లు ఏర్పాటు, ఈ-ఆటోలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా మెరుగైన పారిశుధ్యం సాధ్యమవుతుందన్నారు. వీధి కుక్కలు కుటుంబ నియంత్రణకు కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, సుప్రీం కోర్ట్ ఉత్తర్వుల మేరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

గుంటూరు నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు మాట్లాడుతూ నగరంలో జిఎంసి, ఆర్&బి రోడ్లను ఈ నెల 15 నాటికి పూర్తి స్థాయిలో మరమ్మత్తులు చేపడతామన్నారు. జిఎంసి పరిధిలోని ఆర్&బి రోడ్లను జిఎంసిలో విలీనం చేయాలని ప్రభుత్వానికి లేఖ పంపాలని ఎస్.ఈ.ని ఆదేశించామన్నారు. నగరంలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, ఇప్పటికే మెరుగైన పర్యవేక్షణకు నియోజకవర్గాల వారీగా సీనియర్ అధికారులను ఎంహెచ్ఓలుగా విధులు కేటాయించామన్నారు. చెత్త తరలింపు వాహనాలు, ఈ-ఆటోలు, జిటిఎస్ ల ఏర్పాటు, కార్మికుల సంఖ్య పెంపులపై త్వరలో సమగ్ర చర్యలు తీసుకుంటామన్నారు. రాత్రి వేళల్లో శానిటేషన్ కార్యక్రమం ప్రారంభానికి చర్యలు తీసుకుంటామని, దీని వలన పారిశుధ్యం మెరుగుదలకు దోహదపడుతుందని తెలిపారు. కమర్షియల్ చెత్త సేకరణకు నియోజకవర్గాల వారీగా టెండర్లు పిలుస్తామన్నారు. విలీన గ్రామాలకు సమగ్ర త్రాగునీటిని అందించే గోరంట్ల కొండ మీద ప్రాజెక్ట్ పనులు వేగంగా చేపట్టేలా కాంట్రాక్టర్ కు ఆదేశాలు ఇచ్చామన్నారు. అలాగే నగరంలో త్రాగునీటి సరఫరాలో అంతరాలను గుర్తించామని, వాటిని త్వరలో క్రమబద్ధీకరణ చేస్తామని తెలిపారు. నగరపాలక సంస్థ ఏబిసి సెంటర్ లో ప్రతి రోజు 100 వీధి కుక్కలకు కుటుంబ నియంత్రణ చేయడానికి లక్ష్యంగా చేస్తున్నామని, త్వరలో 150 కుక్కలకు చేయడానికి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు.

శాసన మండలి సభ్యులు కె. ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ గోరంట్ల కొండ మీద త్రాగునీటి ప్రాజెక్ట్ 2 ఏళ్ల నుండి పురోగతి లేదని, ప్రాజెక్ట్ పూర్తి అయితే విలీన గ్రామాలకు త్రాగునీటి సమస్య తీరుతుందని, కనుక పనులు వేగంగా చేయాలన్నారు. బ్రాడిపేట 4వ లైన్ రోడ్ పూర్తిగా ధ్వంసం అయిందని, నూతనంగా రోడ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు.

గుంటూరు తూర్పు శాసన సభ్యులు నసీర్ అహ్మద్ మాట్లాడుతూ ఇళ్ల మధ్యలో ఖాళీ స్థలాల వలన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. రోడ్లకు ప్యాచ్ వర్క్ వెంటనే చేపట్టాలన్నారు. పారిశుధ్య నిర్వహణకు క్షేత్ర స్థాయిలో సమస్యల పరిష్కారంకు చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రత్తిపాడు శాసన సభ్యులు రామాంజనేయులు మాట్లాడుతూ గుంటూరు నగరంలో 14 ఏళ్ల క్రితం విలీనమైన గ్రామాలకు త్రాగునీటిని అందించలేక పోతున్నామని, తక్షణం త్రాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలన్నారు.వీధి కుక్కల కుటుంబ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలన్నారు.

సమావేశంలో జిఎంసి అదనపు కమిషనర్ ఓబులేసు, ఎస్.ఈ. శ్యాం సుందర్, సిటి ప్లానర్ రాంబాబు, సిఎంఓహెచ్ డాక్టర్ శోభారాణి, పబ్లిక్ హెల్త్ ఎస్.ఈ. డి.శ్రీనివాస్, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, టి.వెంకట కృష్ణయ్య, డి.శ్రీనివాసరావు, ఈఈలు, డిసిపిలు, ఏసిపిలు, ఎంహెచ్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల పురోగతే తల్లిదండ్రుల ఆకాంక్ష ...ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ.



**పొన్నూరు మేజర్ న్యూస్:** లయన్స్ పాలిస్ సర్వీస్ సెంటర్ & స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం సంయుక్తంగాపొన్నూరు లయన్స్ పాలి సర్వీస్ సెంటర్ లో దసరా సెలవుల్లో స్టూడెంట్స్ స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు పిన్నిబోయిన శ్రీమన్నారాయణ తెలిపారు.లయన్స్ పాలిస్ సర్వీస్ సెంటర్ & స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం సంయుక్తంగా దసరా సెలవుల్లో "ఈతరంలో మేము ప్రత్యేకం " పేరుతో ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ నేతృత్వంలో డ్యాన్స్ & పర్సనాలిటీ డెవలప్మెంట్ స్పెషల్ క్యాంప్ నిర్వహిస్తున్నారని తెలియచేశారు. ఈ సందర్భంగా ప్రారంభ సభలో ఆయన మాట్లాడుతూ పిల్లలను తీర్చిదిద్దడం అంటే తల్లిదండ్రులు తమ వృద్ధాప్య జీవితాన్ని సక్రమంగా, సజావుగా గడిపేందుకు ప్రణాళికలను అమలు చేయడం అనే పరమార్థాన్ని తల్లిదండ్రులు అర్థం చేసుకోవాలని అన్నారు. అక్టోబర్ 5 వ తేదీ నుండి అక్టోబర్ 11తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 8గంటల నుండి 10 గంటల వరకు ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ పర్యవేక్షణలో వారం రోజుల పాటు జరిగే ఈ క్యాంప్ లో... విద్యార్థులకు ఆసక్తిని కలిగించేందుకు ఫోక్, వెస్టర్న్, భాంగ్రా డ్యాన్స్ లను శిక్షణ ఇవ్వటం జరుగుతుందని ఆయన తెలిపారు .విద్యార్థులకు హాని కలిగించే జంక్ ఫుడ్ తినటం వలన కలిగే ప్రమాదాలపై హెల్త్ ట్రైనింగ్ ఇవ్వటంతో పాటుసెల్ ఫోన్లు వీడియో గేమ్, కార్టూన్ చానెల్ కు బానిసలుగా మారి అమూల్యమైన సమయాన్ని , మేధస్సు ను, టెక్నాలజీని వృధా చేస్తున్న విద్యార్థులకు కౌన్సెలింగ్ క్లాసులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జ్ఞాపకశక్తిని పెంపొందించుకుని చదువుని ఇష్టంగా, సులువుగా చదవడం జరుగుతుందని ఆయన తెలిపారు.తల్లిదండ్రులు ఆశించే ఫలితానికి తగ్గట్టుగా చేయవలసిన కృషిని గురించి ,లైఫ్ స్కిల్స్" పై పట్టు సాధించడానికి ఎడ్యుకేషనల్ కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు విలువైన మెటీరియల్, సర్టిఫికెట్ అందజేస్తామన్నారు.. ఈ వినూత్నమైన క్యాంప్ లో తల్లిదండ్రులు తమ పిల్లలను చేర్పించి మంచి మార్పులు చూడగలరని నిర్వాహకులు తెలిపారు.

## ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం కి ISO 9001:2015 సర్టిఫికేషన్

పెదకాకాని మేజర్ న్యూస్ : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం (ANU)కి ISO 9001:2015 సర్టిఫికేషన్ లభించింది. ఈ గుర్తింపు విశ్వవిద్యాలయం నిర్వహణ, విద్యా ప్రమాణాలు, మరియు మౌలిక వసతులు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ఉన్నాయని తెలియజేస్తుంది. విశ్వవిద్యాలయం నిరంతరం నాణ్యత పెంపొందించడానికి కృషి చేస్తుండటానికి ఈ సర్టిఫికేషన్ ప్రాధాన్యత కలిగినదని వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ గంగా ధర్ రావు పేర్కొన్నారు. విశ్వవిద్యాల కీర్తి ప్రతిష్టలు పెంచేందుకు నాణ్యమైన బోధన, పరిశోధన రంగాలను బలోపేతం చేసేందుకు ఇటువంటి గుర్తింపు సంస్థల సహకారం అవసరమన్నారు. రెక్టార్ ప్రొఫెసర్ రత్న షీలా మణి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ జి .సింహాచలం, ఐక్యుఏసి డైరెక్టర్ డాక్టర్ కృష్ణ సత్య, అసిస్టెంట్ డైరెక్టర్ ఎం. గోపి కృష్ణ, ర్యాంకులకు విభాగం కోఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.



## సినీ నటులను విమర్శించడమే రాజకీయమా? మా 'ఏపి'అధ్యక్షుడు దిలీప్ రాజా




**తెనాలి మేజర్ న్యూస్ :** సినీ నటీనటులను విమర్శించడమే రాజకీయమైతే ఆయా పార్టీల మేనిఫెస్టోలో చూపిస్తూ ఎన్నికల బరిలోకి రావాల్సిందిగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ 24 క్రాఫ్ట్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షులు, సినీదర్శకుడు దిలీప్ రాజా సూచించారు.సినిమావాళ్ళంటే ఎంతో చులకన భావం ఉండటం వలనే వ్యక్తిగత జీవితాలపై కామెంట్స్ చేస్తున్నారని ఆయన అన్నారు. గుంటూరు జిల్లా, తెనాలి లోని "మా ఏపి" కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ బహుభాషా హీరోయిన్ విడాకులపై తెలంగాణ పొలిటీషియన్ చేసిన వ్యాఖ్యలు చూశాక మంచిభాషలో మాట్లాడటానికి నోరుని ఎంతో అదుపులో ఉంచుకోవాల్సివచ్చిందన్నారు. మీకు మీకు రాజకీయ విభేదాలుంటే ఆయా విధివిధానాలపై విమర్శలు చేయాలిగానీ సినిమా నటులపై సెటైర్లు వేయడానికి కాదన్నారు.సినీ నటులు మనోభావాలు దెబ్బతినేలా ఎవరు మాట్లాడినా సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఇల్లు కాల్చిన తర్వాత తప్పయి పోయింది.. వెనక్కి తీసుకుంటున్నామంటే ఎలా సరిపోతుందని ఆయన ప్రశ్నించారు.ప్రజలు ఓట్లు వేసి గెలిపించేది నిరుద్యోగాన్ని పారద్రోలటానికి.. ప్రజాశ్రేయస్సుకోసం.. వీలైతే పేదోడికి విద్య వైద్యం ఉచితంగా అందించడానికి.. రహదారులు సక్రమంగా వుంచడానికి కానీ సినిమా నటుల వ్యక్తిగత జీవితాలపై బురదజల్లడానికి కాదని దిలీప్ రాజా హితవు పలికారు. ఉన్నత న్యాయ స్థానం ఇచ్చిన విడాకుల తీర్పుపై విపరీత వ్యాఖ్యలు చేయడమంటే న్యాయస్థానాలను అగౌరవపరచినట్లేనని ఆయన చెప్పారు.గతంలో తమిళనాడులోని ఒక రాజకీయ నాయకుడు నటి త్రిషపై చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారాన్ని రేపిందని దర్శకుడు కనపర్తి రత్నాకర్ గుర్తు చేశారు. సహజంగా సినిమా వాళ్ళెవరూ రాజకీయనాయకులను విమర్శించరని అలాంటి నేపథ్యంలో సినిమావాళ్ళపై వ్యక్తిగత జీవితాలకు ఇబ్బందులు కలిగేలా రాజకీయ నాయకులు మాట్లాడటం ఎంత వరకు సమంజసమని నటుడు మిలటరీ ప్రసాద్, వేమూరి విజయభాస్కర్ పేర్కొన్నారు. సమావేశంలో డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ మురళీకృష్ణ, సహాయ దర్శకులు ఇంటూరి విజయ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటిన్‌కి రూ. 10లక్షల విరాళం అందించిన జీవీ



**నూజెండ్ల, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో అన్నక్యాంటీన్ల నిర్వహణకు రూ.10 లక్షల చెక్కును వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మెల్యే జీవీని అభినందించారు. అనంతరం జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్ రెడ్డి అక్రమంగా తనవద్ద పెట్టుకున్న ఫర్నీచర్‌తో పాటు దోచుకున్న రూ.లక్షల కోట్ల ప్రజాధనాన్ని కూడా తిరిగివ్వాలని డిమాండ్ చేశారు. తండ్రి అధికారాన్ని అడ్డంపెట్టు కుని దోచుకున్న సంపదతో పాటు, గత ఐదేళ్లు దోచుకున్న లక్షల కోట్లు జగన్ వెనక్కి ఇవ్వాల్సిందే అని ఆయన స్పష్టం చేశారు. జగన్ ఇడుపులపాయ, యలహంక, లోటస్ పాండ్, తాడేపల్లి ప్యాలెస్‌లు అన్నీ ప్రజల నుంచి దోచుకున్న ధనంతో కట్టినవి కాదా? ప్రతి జిల్లాలో వైసీపీ కార్యాలయాల నిర్మాణం చేపట్టింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే జీవీ వెంట నూజెండ్ల మండలం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఆదేశాలతో ప్రభుత్వ కార్యాలయాలను తనిఖీ



**మాచవరం, మేజర్ న్యూస్ :** మాచవరం మండలంలోని గంగిరెడ్డిపాలెం గ్రామ సచివాలయాన్ని మండల ప్రత్యేక అధికారి బి శ్రీకృష్ణదేవరాయలు జిల్లా కలెక్టర్ వారి ఆదేశాల ప్రకారం తనిఖీ చేయడం జరిగింది. ఈ తనిఖీలో భాగంగా వివిధ రకాల రిజిస్టర్లను సిబ్బంది అటెండెన్స్ వివరాలను తెలుసుకొని పలు రకాల సూచనలు చేసి ఉన్నారు. అలాగే మాచవరం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసి సిబ్బంది సమయ పాలన రిజిస్టర్లను, పరిసరాలను పరిశీలించి పలు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం ఈ కార్యక్రమం అనంతరం మండలంలోని రైతు సేవా కేంద్రాలలోని వ్యవసాయ సహాయకులు నమోదు చేసినటువంటి పంటను సూపర్ చెక్ చేసి పంటను నిర్ధారించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే. రామమ్మ వ్యవసాయ శాఖ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## పేదల పక్షపాతి చంద్రబాబునాయుడు

**చెత్త పన్ను ఎత్తివేయటం హర్షణీయం - ఎమ్మెల్యే గల్లా మాధవి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**



పేదల పక్షపాతి చంద్రబాబు నాయుడు అని మరోసారి నిరూపితం అయ్యిందని, చెత్త పన్ను వసూళ్లను కూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేస్తామని చంద్రబాబు చెప్పారని, ఆ మాట ప్రకారం చెత్త పన్నును ఎత్తివేస్తున్నట్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించటం హర్షనీయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. శుక్రవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ చెత్తపన్ను తొలగింపుపై ప్రజల నుండి హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయని, ఇది పెత్తందారుడు జగన్ రెడ్డికి చెంపపెట్టు లాంటిదన్నారు. చెత్త పన్ను వసూళ్లను మొదటి నుంచిటీడీపీ, జనసేన పార్టీలు వ్యతిరేకిస్తూనే ఉన్నాయని, కరోనా వేళ వినియోగ రుసుముల వసూళ్ల ప్రతిపాదనలను టీడీపీ, జనసేనలు వ్యతిరేకించారు. అయినప్పటికీ వ్యతిరేకతను పట్టించుకోని ప్రభుత్వం తన పని తాను చేసుకుపోయిందని, ఇది పేద ప్రజలకు తీవ్ర భారంగా మారిందన్నారు. చెత్త సేకరణ పేరుతో గత ప్రభుత్వం ఇళ్ల నుంచి నెలకు రూ.30 నుంచి రూ.150 చొప్పున వసూలు చేసేదని, ఇలా ఏటా రూ.200 కోట్లు వసూలు చేసేదన్నారు.దీనిని వ్యతిరేకిస్తూ టీడీపీ ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాలు నిర్వహించామన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు కూడా తమ ప్రభుత్వం రాగానే చెత్త పన్ను వసూలు చేయమని హామీ ఇచ్చారని,ఈ హామీని నిలుపుకున్నదని,ఇది మంచి ప్రభుత్వం అనటానికి ఇదే ఉదాహరణ అని గల్లా మాధవి తెలిపారు.

# ఊరు వెళ్తున్నారా.. జరజాగ్రత్త

- సమాచారం మీది.. భద్రత మాది
- కాళీ నివాసాలపై ఎల్ హెచ్‌ఎంఎస్ తో.. పోలీసుల నిఘా నేత్రం






**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సెలవులకు వెళ్లి వచ్చేసరికి తలుపులు బార్లా తెరిసి, బీరువా పగులగొట్టి నగదు, నగలు, ఇతర విలువైన వస్తువులన్నీ చోరీకి గురవుతుంటాయి. యజమానులు లేని నివాసాలనే గుర్తించి చోరీ చేస్తూ ఉంటారు. ఇలాంటివి తరచూ గమనిస్తూనే ఉంటాం. 90 శాతం దొంగతనాలు తాళాలు వేసి వెళ్లిన నివాసాలలోనే జరుగుతుంటాయని పోలీస్ రికార్డులు వివరిస్తున్నాయి. ఇక ఇలాంటి దొంగతనాలకు చెక్ పడనుంది. తాళాలు వేసిన నివాసాలకు రక్షణ కల్పించేందుకు పోలీసులు ప్రయోగిస్తున్న సరికొత్త నిఘా నేస్తం (లాకెడ్ హౌస్ మానిటరింగ్ సిస్టం). ఎల్ హెచ్‌ఎంఎస్. ప్రజల సహకరిస్తే ప్రత్యేకంగా పోలీసులు వివరిస్తున్నారు.

**యాప్‌లో నమోదు చేసుకుంటే చాలు..**

ఇంటికి తాళంవేసి వెల్తున్నట్లయితే, మీరు ఊరు వెళ్ళి వచ్చేంతవరకు, సిసి కెమెరా టెక్నాలజీ ద్వారా పోలీస్ పర్యవేక్షణ లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్ హెచ్ ఎం ఎస్ )తో మీ ఇంటిమీద నిఘా ఉంచబడుతుంది. ప్లే స్టోర్ నుండి ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకొని, యాప్ లోకి వెళ్లి మీ వివరాలు, చిరునామా, సెల్ నెంబరూ వివరాలకు సంబంధించిన దరఖాస్తును భర్తీచేస్తే పోలీస్ వారు రిజిస్ట్రేషన్ యూనిక్ ఐడి ఇస్తారు. ఫలానా రోజుల్లో ఊరు వెళ్తున్నామని పోలీసులకు ముందస్తు సమాచారం ఇవ్వాలి. అప్పుడు మీ ఇంటికి వచ్చి వైర్లెస్ మోషన్ కెమెరా ద్వారా ఇల్లు నిఘాలో ఉంచబడుతుంది. కెమెరా పోలీస్ కంట్రోల్ రూంకు అనుసంధానమై ఉంటుంది.

కావున ప్రజలు పైన తెలియపరచిన ఎల్ హెచ్ ఎం పోలీస్ యాప్ ను మీ యొక్క మొబైల్ నందు ఇన్స్టాల్ చేసుకొని పోలీసులకు సహకరించవలసిందిగా వారు కోరుతున్నారు.

**ఊరు వెళ్లాల్సి వస్తే.. మరికొన్ని జాగ్రత్తలు**

దసరా పండుగ సెలవులకో, ఇంకో శుభకార్యా అనుకో ఊరు వెళ్లాల్సి వస్తే, విలువైన బంగారు, వెండి, ఆభరణాలు, డబ్బులు, బ్యాంక్ లాకర్లలో భద్రపర్చుకోవాలని పోలీసులు సూచిస్తున్నారు. ఇంట్లో అమర్చిన సీసీ కెమెరాలతో ఆన్‌లైన్ ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించుకోవాలని తెలిపారు. మీరు ఇంటికి తాళాలు వేసి వెళ్తున్న, ఊరు వెళ్తున్న వివరాలు సోషల్ మీడియాలో పోస్టు చేయొద్దన్నారు. మరో ముఖ్య విషయం ఏంటంటేబయటకు వెళ్లేటప్పుడు ఇంటి లోపల, కొద్దిపాటి వెలుతురు ఉండేలా చూసుకోవాలని సూచించారు. అవకాశం ఉంటే ఇంటికి సెక్యూరిటీ అలారం, మోషన్ సెన్సర్ లేదా సెంట్రల్ లాక్ సిస్టమ్?ను అమర్చుకోవాలన్నారు. ఇంట్లో లేనప్పుడు పాలప్యాకెట్లు, పత్రికలు తలుపు ముందు జమవ్వకుండా చూడాలన్నారు. ఇంటి బయట, లోపల కొన్ని లైట్లు ఆన్‌లో ఉంచాలన్నారు. హ్యాపీగా పండుగను ఎంజాయ్? చేసొద్దామని సొంతూర్లకు వెళ్తున్న వారు పైన వివరించిన జాగ్రత్తలను పాటించి, మీ ఇంటిని దొంగల బారి నుంచి కాపాడుకోవాలని సత్తెనపల్లి పోలీసులు వివరిస్తున్నారు.

## ఊరేళ్లుతుంటే పోలీసులకు సమాచారం ఇవ్వండి : జిల్లా ఎస్పీ



**నరసరావుపేట, మేజర్ న్యూస్**

దసరా పండుగ సందర్భంగా ఏవరైనా ఇంటిని వదిలి ఊరువెళుతుంటే అట్టి సమాచారాన్ని స్థానిక పోలీసుస్టేషన్లో తెలియజేయాలని పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు తెలిపారు. అదే విధంగా యల్ హెచ్ యమ్ ఎస్ పోలీస్ యాప్లోకి వెళ్లి మీ వివరాలు మరియు చిరునామాతోపాటు సెల్ నెంబర్ ఇచ్చి ఆన్‌లైన్‌లో రిజిస్టర్ చేసుకోవాలని చెప్పారు. ఆలా రిజిస్టర్ చేయించుకున్నవారి ఇల్లు సీసీ కెమెరా పర్యవేక్షణలో నిఘా ఉంటుందన్నారు. తాళ్లం వేసి వున్నా మీ ఇంటి భద్రత కోసం పోలీస్ వారు అందిస్తున్న ఉచిత సేవలను పల్నాడు జిల్లా ప్రజలు ఉపయోగించు కోవాలని ఎస్పీ కంచి శ్రీనివాసరావు కోరారు.

## శ్రీ లక్ష్మీదేవిగా అమ్మవారు

**వినుకొండ, మేజర్ న్యూస్ :** ఆర్యవైశ్య సంఘ దేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవ లో భాగంగా నాలుగవ రోజు ప్రత్యేక అలంకారం గర్భగుడిలో అమ్మవారు శ్రీ లక్ష్మీదేవిగా అలంకరించారు. ఉదయం 10 గంటలనుండి దంపతులచే వెయ్యి మంది మహిళలచే కుంకుమ పూజ అత్యంత వైభవపేతంగా నిర్వహించారు .మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాలకు తీర్థ ప్రసాద వినియోగము. రాత్రి 7:30 నిమిషాలకు నిత్య పూజా అధికారి 8 గంటలకు 40 మంది చిన్నారులచే భరతనాట్య ప్రదర్శన జరిగింది. కార్యక్రమంలో అధ్యక్షులు మిత్తింటి కృష్ణ ఆంజనేయులు ప్రధాన కార్యదర్శి పెనుగొండ రమేష్ కోశాధికారి కన్నెగండ్ల అనంత కోటేశ్వరరావు గౌరవ అధ్యక్షులు నేరెళ్ల వెంకట పాపారావు గౌరవ ప్రధాన కార్యదర్శి పెండ్యాల శ్రీనివాసరావు సాహ కోశాధికారి కోట వెంకట ప్రకాష్ బాబు తదితరులు పాల్గొని భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు



## చిన్న షిరిడీలో ఘనంగా శ్రీదేవి నవరాత్రులు







**వినుకొండ, మేజర్ న్యూస్ :** శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు, శాంతి ఆశ్రమ ట్రస్ట్ ఆధ్వర్యంలో అఖండ జ్యోతి ప్రదాత, నిత్య అన్నదా పూజ్య శ్రీ హిమాలయ గురువు దివ్య ఆశీస్సులతో మండలం విఠంరాజు పల్లి సాయి బృందావనం (చిన్న షిరిడి) లో ఘనంగా శ్రీదేవి శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. వేడుకల్లో ట్రస్ట్ వారు మాట్లాడుతూ శనివారం వరకు తొమ్మిది రోజులు రాజశ్యామల యాగం , గురూజీ చేతుల మీదుగ కుంకుమ పూజ జరుగును. పూజ శ్రీ హిమాలయ గురువు అఘోరీ బాబాగా తొమ్మిది రోజులపాటు ఈ సర్వలోక కళ్యాణం కొరకై మౌన దీక్షలో ఉంటారని, మూడవ రోజు అయిన శుక్రవారం ఉదయం 6 గంటలకు నుండి గణపతి పూజ స్వస్తి పుణ్యాహవాచనం, నవగ్రహ మండపారాధన ,యోగిని మండపారాధన, 108 శ్రీ చక్ర కలశ స్థాపన ,అమ్మవారి విగ్రహ స్థాపన, శ్రీ చక్ర మెరుగు మూడు అడుగులు స్థాపన అభిషేకములు పూజా పూజా కార్యక్రమం నిర్వహించ నున్నారు . కార్యక్రమంలో మహిళా భక్తుల పెద్ద ఎత్తున పాల్గొన్నారు. శ్రీదేవి నవరాత్రి ఉత్సవాలలో ప్రతిరోజు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నట్లు తొమ్మిది రోజులు తీర్థప్రసాద వితరణ, విజయదశమి రోజున భారీ అన్నసంతర్పణ కార్యక్రమం అని తెలిపారు . కార్యక్రమంలో శాంతి ఆశ్రమ ట్రస్టు సభ్యులు కనుగండ్ల అనంత కోటేశ్వరరావు పెండ్యాల మోహన్ రావు పెండ్యాల పుల్లారావు కాశి పప్పు రావురి సుధాకర్ తాతా రమేష్ మునిరెడ్డి జోగిపర్తి స్వామి సత్య సురేష్ జెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీం ఆదేశాలను స్వాగతిస్తున్నాం : మన్నవ మోహనకృష్ణ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీకి కల్తీ నెయ్యి వినియోగించారన్న అంశంపై సుప్రీంకోర్టు దేశ అత్యున్నత న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను స్వాగతిస్తున్నామని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ వ్యాఖ్యానించారు. ఐదుగురు సభ్యులతో కూడి స్వతంత్ర సిట్ ఏర్పాటుతో అసలు విషయాలు త్వరలోనే బయటకు వస్తాయన్నారు. సిట్‌లో ఇద్దరు సీబీఐ అధికారులు, ఇద్దరు ఏపీ పోలీస్ అధికారులు, ఎఫ్ఎస్ఎస్ఏఐ నుంచి ఒకరు సభ్యులుగా ఉండాలని సుప్రీం కోర్టు సూచించడంపై మోహనకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం గుంటూరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వైసీపీ ఐదేళ్ల పాలనలో తిరుమల కొండను అపవిత్రం చేశారని, శ్రీవారి లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి ఉపయోగించడంతో కోట్లాది మంది భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని అన్నారు. సిట్ ఏర్పాటుతో స్వామివారి భక్తులకు, ప్రజలకు వాస్తవాలు తెలుస్తాయని, తప్పు చేయనివారు భయపడరని, విజిలెన్స్ ఎంక్వైరీ అంటే వైసీపీ నేతలు ఎందుకు భయపడుతున్నారు? అని ప్రశ్నించారు. తిరుమల ప్రసాదంపై రాజకీయం చేయవద్దని సుప్రీంకోర్టు హెచ్చరించినా జగన్ మాత్రం పదేపదే మీడియా ముందుకు వచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కనీసం మీడియా సమావేశం నిర్వహించని జగన్... ఇప్పుడు నిత్యం మీడియా ముందుకు వచ్చి పచ్చిఅబద్ధాలు మాట్లాడుతూ ప్రజల్ని నమ్మించే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. కేవలం చంద్రబాబును, కూటమి ప్రభుత్వంపై ఆరోపణలు చేయడానికే జగన్ మీడియా సమావేశాలు నిర్వహిస్తున్నారని, జగన్‌రెడ్డి నాలుకకు నరం లేదు... మాటకు విలువ లేదన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిపై తనకు నమ్మకం ఉందని ఇప్పటికి జగన్ సూటిగా చెప్పలేకపోతున్నారని అన్నారు. డిక్లరేషన్ ఇవ్వాల్సి వస్తుందనే వెంకన్న దర్శనాన్ని సైతం రద్దు చేసుకున్నారని, తిరుమల ప్రాశస్త్యం గురించి గతంలో ఎప్పుడైనా జగన్ మాట్లాడారా? అలాంటి వ్యక్తి నేడు తిరుమల లడ్డూ గురించి మాట్లాడటం దారుణ మన్నారు. నెయ్యి టెండర్ల విధానాన్ని వైసీపీ ప్రభుత్వం ఏవిధంగా మార్చింది? అర్హత లేని కంపెనీలకు టెండర్లు ఎలా ఇచ్చారు? అసలు సరఫరాదారు నుండి నెయ్యి సరఫరా ఎందుకు జరగలేదు? అని ప్రశ్నించారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో హిందూ దేవాలయాలపై అనేక దాడులు జరిగాయని కానీ ఒక్కరిని కూడా జగన్ ప్రభుత్వం అరెస్టు చేయలేదన్నారు. శాస్త్రానికి, ధర్మానికి వ్యతిరేకంగా వైసీపీ నేతలు శ్రీవారి విషయంలో వ్యవహరించారని బ్రహ్మోత్సవాల సమయంలో భార్య పక్కన లేకుండానే పట్టు వస్త్రాలు సమర్పించారని, తిరుమల విషయంలో మొదటి నుంచి జగన్ వైఖరి సరగా లేదన్నారు. లడ్డూ విషయంలో ఆత్మరక్షణలో పడ్డ వైసీపీ నేతలు సుప్రీం కోర్టు ఆదేశాలను సైతం తప్పుబట్టడం దుర్మార్గమన్నారు. అధికార మత్తులో ఇష్టాను సారంగా వ్యవహరించిన వారు తప్పించుకులేరని ఇకనైనా చేసిన తప్పును ఒప్పుకుని శిక్షణ అనుభవించేందుకు సిద్ధం కావాలని మోహనకృష్ణ సూచించారు.



## మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తాం : టీడీపీ నేతలు



**రెంటచింతల, మేజర్ న్యూస్ :** మండల అభివృద్ధికి పూర్తిస్థాయిలో సహకరిస్తామని మండల టీడీపీ నేతలు నూతన ఎంపీడీవో సరోజినీదేవికి తెలిపారు. శుక్రవారం ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన సరోజినీదేవిని టీడీపీ నేతలు అబ్బిరెడ్డి, గొంటు సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, రాజ్ కుమార్, ప్రభు రాజ్ తదితరులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి అభినందించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ రాజకీయాల కతీతంగా గ్రామాలను అభివృద్ధి చేద్దామన్నారు. ఆయా శాఖల అధికారుల సమన్వయంతో మండల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో అంటు వ్యాధులు ప్రబలకుండా ప్రజలు రోగాల బారిన పడకుండా పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని ఈ సందర్భంగా ఎంపీడీవోను టీడీపీ నేతలు కోరారు. కార్యక్రమంలో పంచాయితీ అధికారి కోటేశ్వరరావు, రవి కిరణ్ రెడ్డి, శౌర్రెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఐగా కోటేశ్వరరావు బాధ్యతలు స్వీకరణ



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో నూతన ఆర్ఐగా పి.కోటేశ్వరరావు శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించినారు. ఆయన ఈపూరు మండలం తహశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చి ఆర్ఐగా బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఆర్ఐగా పనిచేస్తున్న సుబ్బారావు డిప్యూటీ తహశీల్దార్‌గా పదోన్నతి పొంది తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నారు. నూతన ఆర్ఐ గా ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా విఆర్ఓలు, రెవెన్యూ సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

## మల్లాదిలో ఎస్పీ ఆదేశాలతో కార్డెన్ సెర్చి



**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ఐపీఎస్ ఆదేశాలమెరకు సత్తెనపల్లి సబ్ డివిజన్ డిఎస్పీ ఎం. హనుమంతరావు అమరావతి సిఐ మాకినేని శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో అమరావతి పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లాది గ్రామంలో శుక్రవారం ఉదయం 4 గంటల నుండి 7.30 గంటల వరకు సుమారు 70 మంది సిబ్బంది మరియు అధికారులు కార్డెన్ సెర్చ్ నిర్వహించడం జరిగింది. సదరు కార్డెన్ సెర్చ్‌లో బడిసెలు -4, పొడవాటి కత్తులు -2, చిన్న కత్తి -1, కొడవలి-1, పలుగు -1, గొడ్డలు -19, రాళ్ల మొక్కలు -1 మూట, బైకులు- 6 సీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు ఉన్నతాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## గాయత్రీదేవిగా రేణుక అమ్మవారు సాక్షాత్కారం



**మాచవరం, మేజర్ న్యూస్ :** మండలంలోని వివిధ అమ్మవారి గ్రామాల్లో శరన్నవరాత్రుల్లో భాగంగా రెండో రోజైన శుక్రవారం (ఆశ్వయుజ శుద్ధ విదియ) నాడు ఆలయాల్లో కొలువైన జగన్మాత చెన్నాయపాలెం రేణుక అమ్మవారిని గాయత్రీదేవిగా మాచవరంలోని శివాలయంలో భ్రమరాంబ సమేత చెన్నుమల్లేశ్వరస్వామి బాలత్రిపురసుందరిగా కన్యకాపరమేశ్వరి వాసవి అమ్మవారు గాయత్రీగా సాక్షాత్కరిచ్చింది అన్ని దేవాలయాలు అర్చకస్వామి బ్రహ్మశ్రీ జానపాటి సీతారామశర్మ ఆనందశర్మ సూర్యపవన్ శర్మ తెలిపారు వేదమాతగా ప్రసిద్ధి పొందిన ఈ తల్లి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ భక్తులను అనుగ్రహిస్తుంది. పంచ ముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టాన దేవత అయిన గాయత్రీదేవిని పూజిస్తే సకల ఉపద్రవాలూ తొలగుతాయనీ, బుద్ధి తేజోవంతం అవుతుందని భక్తుల నమ్మకం. శుక్రవారం వంగ, ఆకుపచ్చ, బంగారు వన్నెల చీరల్లో కొలువు దీరిన అమ్మవారికి నైవేద్యంగా పులిహోర, కేసరి, పులగాలను సమర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆలయ ధర్మకర్తలు వంకాయల కాశీ విశ్వనాథం, వంకాయల రమేష్ భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అన్ని దేవాలయాల్లో భక్తులు మహిళలు పాల్గొన్నారు.

# జగన్ బెంగళూరులో ఫుల్‌టైమ్, రాష్ట్రంలో పార్ట్‌టైమ్ రాజకీయాలు : ఎమ్మెల్యే జీవీ



**వినుకొండ, మేజర్ న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి జగన్ బెంగళూరులో ఫుల్‌టైమ్, రాష్ట్రంలో పార్ట్‌టైమ్ రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు ఎద్దేవా చేశారు. అసలు పాస్‌పోర్ట్‌కు కోర్టు ఇబ్బంది లేకుంటే లండన్‌లో ఫుల్‌టైమ్, బెంగళూరులో పార్ట్‌టైమ్ ఉంటూ ఆంధ్రా ప్రజల్ని గాలిగి వదిలేసేవాడని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దోపిడీ తప్ప ప్రజల కోసం నిలబడి పని చేద్దామని ఆలోచనలే వ్యక్తులు ఇలానే తగలబడతారని చురకలు వేశారు. జగన్ తన 5ఏళ్ల ఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టళ్లలో ఒక్కదాన్నైనా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. పేదపిల్లలు చదువుకునే గురుకుల పాఠశాలలు, హాస్టళ్లను నిర్వీర్యం చేశారని వాపోయారు. నా బీసీలు, నా ఎస్సీలని మాటల కోతలు కోసిన జగన్మోహన్ రెడ్డి, ఆ ఎస్సీ, ఎస్టీ, బీసీ పిల్లలను చదువుకునే హాస్టళ్లలో బాత్రూమ్‌లు రిపేర్ గానీ, మంచినీళ్ల టాప్ వేయించడం గానీ చేయలేదన్నారు. శుక్రవారం మంత్రి నారా లోకేష్‌ను ఆయన నివాసంలో ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు మర్యాదపూర్వకంగా కలిశారు. తన శివశక్తి ఫౌండేషన్ ద్వారా వినుకొండ నియోజకవర్గంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ల విద్యార్థుల సౌకర్యాల కోసం రూ.15 లక్షలు విరాళంగా ఇస్తానని మంత్రి లోకేష్‌కు చెప్పినట్లు ఎమ్మెల్యే జీవీ వెల్లడించారు. ఆయా హాస్టళ్లలో సౌకర్యాల కల్పన, మరమ్మతులు, ఆట వస్తువుల కొనుగోలు వంటి అవసరాలకు ఈ మొత్తం ఉపయోగించుకోవాలని కోరారు. రానున్న 2, 3నెలల్లో అవన్నీ పూర్తి చేస్తామన్నారు. అలానే తన తల్లి పేరిట మహిళా జూనియర్ కాలేజీ లేదా మహిళా హైస్కూల్ పెడితే కావాల్సిన స్థలం, నిర్మాణ వ్యయంలో 25% చెల్లించడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. గతంలో తమ సొంత గ్రామం ఇనిమెళ్లలో తన తండ్రి పేరిట గతంలో స్థలం ఇచ్చి హైస్కూల్ తీసుకొచ్చామని, ఇప్పుడా స్కూల్‌కు కూడా అదనపు గదులు అవసరం అవుతున్నాయన్నారు. దానికి కూడా 25% విరాళం ఇస్తానన్నారు. ఇదే సందర్భంగా జగన్ రెడ్డి రాష్ట్రాన్ని 14 లక్షల కోట్ల అప్పులపాలు చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. జనాన్ని లూటీ చేసి జనాన్ని అప్పులో ఊబిలోకి నెట్టారన్నారు. ఇలాంటి తరుణంలో పిల్లలకు అవసరమైన పాఠశాలలు, కళాశాలల నిర్మాణం కోసం 25% విరాళం ఇస్తే వారి పేర్లు పెట్టుకునే అవకాశం కల్పించాలని మంత్రి లోకేష్ ను కోరినట్లు తెలిపారు. ఓటమి దగ్గర్నుంచి ఏపీకి పార్ట్‌టైమ్ పొలిటీషియన్‌గా మారిన జగన్ వారంలో 2, 3రోజులు, నెలలో ఓ 10 రోజులే రాష్ట్రంలో ఉండి మిగిలి రోజులు బెంగళూరు ఎలహంక ప్యాలెస్‌లో మకాం వేస్తున్నాడన్నారు. ఆ పార్ట్ టైమ్‌లో కూడా కుట్రలు, శవ రాజకీయా లతో కూటమి ప్రభుత్వంపై బురద చల్లడానికి సరిపోతోందన్నారు. అసలు ఇన్ని లక్షల కోట్లు దోచుకున్న జగన్ అధికారం దిగిపోయిన ఈ 100 రోజుల్లో కనీసం ఒక్కమంచి పని అయినా చేశారా అని ప్రశ్నించారు. కనీసం ఒక్క పేదవాడికి అయినా న్యాయం చేశారా అని నిలదీశారు. కోర్టులో ఆ పాస్‌పోర్ట్ ఇబ్బందిగనక లేకుంటే ఈపాటికే చక్కగా లండన్ చెక్కేసేవాడన్నారు. ఒక్క అవకాశం అంటూ అధికారంలోకి వచ్చి... ఏ అవకాశం వచ్చిన సొంత దోపిడీకే వాడుకున్న గజ దొంగ జగన్ అని తూర్పార బట్టారు. అవన్నీ గుర్తించే ప్రజలు 151 నుంచి 11కి దించారన్నారు. అతడు చేసిన తప్పులకు ప్రజలు ఎప్పుడు వచ్చి దాడి చేస్తారో, రాళ్లు వేస్తారో అనే భయంతో ఇల్లునే జైలుగా కట్టించుకున్న మహానుభావుడు కూడా జగనే అన్నారు. జగన్ చేసిన తప్పులు, పెట్టిన తప్పుడు కేసులతో ప్రజలకు భయపడి పరదా ల్లో దాక్కోవడం, 20, 30 కిలోమీటర్లకు కూడా హెలీకాప్టర్లలో వెళ్లడం చేసేవాడన్నారు. చేసిన పాపాలు, సీబీఐ కేసులు వెంటపడుతునే ఉన్నాయని, భవిష్యత్‌లో అతడు జైలుకి పోవడం ఖాయమనీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. జగన్‌కు ఇప్పుడు ఇంట్లో ఉన్నా సుఖం లేదని, చేసిన పాపాలు గుర్తొస్తునే ఉంటాయన్నారు. ఇప్పటికైనా జగన్ మారాలి, తప్పుడు రాజకీయాలు, శవరాజకీయాలు మానుకో వాలని హితవు పలికారు.

## బాధ్యతలు స్వీకరించిన ఆర్డిఓ, ఎంపీడీవోలు





**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** సత్తెనపల్లి డివిజన్ నూతన ఆర్డీఓ గా గురజాల నుండి బదిలీపై వచ్చిన రమాకాంత్ రెడ్డి, నెకరికల్లు నుండి బదిలీపై వచ్చిన ఎంపీడీవో శ్రీనివాసరెడ్డిలు గురువారం కార్యాలయాల్లో బాధ్యతలు స్వీకరించారు. ఆర్డీవో రమాకాంత్‌రెడ్డి మాట్లాడుతూ క్షేత్ర స్థాయిలో అధికారు లందరూ ప్రజల సమస్యలపై సత్వరమే స్పందించాలని, రెవిన్యూ సేవలు పారదర్శకంగా, వేగంగా ప్రజలకు అందేలా చూస్తామన్నారు. ఎంపీడీవో బండి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ పల్లెల సమగ్ర అభివృద్ధికి, సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అమలు చేసేందుకు, నూరు శాతం పన్నుల వసూలుకు, నియోజకవర్గంలో అన్ని విభాగాల్లో మండలాన్ని ముందు వరుసలో నిలిపేందుకు కృషి చేస్తామన్నారు. వీరితోపాటు డిఆర్డిఏ వెలుగు ఏపీయం జొన్నకూటి సమాధానం బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కృపావేణి క్రోసూరు వెళ్లారు. విధుల్లో చేరిన అధికారులకు ఆయా శాఖల సిబ్బంది, కార్యాలయ అధికారులు స్వాగతం పలికి అభినందనలు తెలియజేశారు.

## పుట్టేంటికల వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి..



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** పట్టణంలోని పెద్ద చెరువులోని జాన్ పహాడ్ షహీద్ దర్గాలో కేశఖండన (పుట్టు వెంట్రుకలు) కార్యక్రమంలో వైసీపీ మాజీ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. నరసరావుపేట పట్టణంలోని పెద్ద చెరువు జాన్ పహాడ్ షహీద్ దర్గాలో నకరికల్లు మండలం చాగల్లు గ్రామ వాస్తవ్యులు షేక్ షరీఫ్ కుమారుని కేశఖండన కార్యక్రమంలో మాజీ శాసన సభ్యులు గోపిరెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు డాక్టర్ కొండపల్లి వెంకటేశ్వరరావు, దేచవరం రాఘవ రెడ్డి, రాజా రెడ్డి, అచ్చి శివకోటి, తురకా నాగుల్ మీరా, బహదూర్, పోతంశెట్టి అంజి పాల్గొన్నారు.

## చెత్త పన్ను రద్దు హర్షణీయం : మద్దిరాల గంగాధర్



**పెదకూరపాడు, మేజర్ న్యూస్ :** పల్నాడు జిల్లా పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లోతెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ నగర, పట్టణాల్లో గత వైకాపా ప్రభుత్వం విధించిన 'చెత్త పన్ను'ను కూటమి ప్రభుత్వం రద్దు చేయటంతో ప్రజల్లో హర్షం వ్యక్తమౌతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను అమలు చేస్తున్నదని, ఇందులో భాగంగానే ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు చెత్తపన్నును రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించారని వెల్లడించారు. ప్రస్తుత ప్రభుత్వ నిర్ణయంతో అన్ని నగర, పురపాలక సంస్థల్లో నెలకు కోట్ల మేర చెత్త పన్ను భారం ప్రజలపై తగ్గనుందని పేర్కొన్నారు. వైసీపీ ప్రభుత్వం చెత్తపన్ను విధించి ప్రజలపై అధిక భారం మోపడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, స్వచ్ఛందంగా ప్రజలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలిపారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వం 2021లో ప్రారంభించిన ఈ చెత్త పన్ను విధానంపై ప్రతిపక్షాలు, అన్ని వర్గాల ప్రజల నుండి వ్యతిరేకత వచ్చినా పట్టించుకోలేదన్నారు. అధికారులు, సిబ్బంది బెదిరింపులు, చెత్తను తీసుకొచ్చి దుకాణాల ముందు పారబోయడం వంటివి చేసినా అప్పటి వైసిపి ప్రభుత్వం వెనక్కు తగ్గలేదని గుర్తు చేశారు. వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ద్వారా బలవంతపు వసూళ్లకు దిగారని అన్నారు. చివరకు చెత్త పన్నులోనూ గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని, చెత్త పన్ను వసూళ్లలోనూ అవినీతి చోటు చేసుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వ పతనానికి చెత్తపన్ను విధింపు ఒక కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం చెత్త పన్ను రద్దుతో ప్రజలు హర్షం వ్యక్తం చేసారని అన్నారు.

## ఎంపీడీవోగా ప్రభాకర్



**ఈపూరు, మేజర్ న్యూస్ :** సాధారణ బదిలీలో భాగంగా మండల అభివృద్ధి అధికారిగా కె.ప్రభాకర్ ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో మేడికొండూరు మండలంలో ఎంపీడీ వోగా పని చేస్తూ సాధారణ బదిలీలలో భాగంగా ఈపూరు ఎంపీడీవోగా పదవీ బాధ్యతలు చేపట్టారు. గతంలో ఎంపీడీవోగా పనిచేసిన రంగనాయకులు ఎన్నికల అనంతరం తిరిగి వెళ్లారు. బాధ్యతలు స్వీకరణ అనంతరం ఎంపీడీవో ప్రభాకర్ మాట్లాడుతూ సిబ్బందిని కలుపుకొనిపోతూ మండలంలో సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

## పెద్దకూరపాడులో ఒక రైలు ఆపుతాం

### దక్షిణ మధ్య రైల్వే జి.ఎం హామీ

**పెద్దకూరపాడు, మేజర్ న్యూస్ :** పెద్దకూర పాడు రైల్వే స్టేషన్లో రేపల్లె ఫాస్ట్ పాసింజర్, పల్నాడు ఎక్స్ ప్రెస్ రైళ్ళలో ఒకదానికి హాల్ట్ కలిపిస్తామని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్, అరుణ్ కుమార్ జైన్ హామీ ఇచ్చారు. శుక్రవారం విజయవాడలో ప్రాంతీయ రైల్వే సమావేశం జరిగిన సందర్భంగా నర్సరావుపేట ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు ద్వారా జి.ఎం. జైన్ కు వినతి పత్రాన్ని అందజేయగా రెండింటిలో ఒక దానికి హాల్ట్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ రచయితలసంఘం రాష్ట్ర కార్యదర్శి కె. శరచ్చంద్రజ్యోతిశ్రీ, జిల్లా రైతుసంఘం సహాయకార్యదర్శి దర్శి శేషారావు, వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ నాయకులు నిమ్మరాజు చలపతిరావు, పెద్దకూరపాడు సర్పంచ్ గుడిపూడి రాజు, తెలుగు దేశం పార్టీ జిల్లా కార్యదర్శి అర్తిమళ్ళ రమేష్, బెల్లంకొండ రామగోపాలరావు, గళ్ళా బాబు, షేక్ ముంతాజ్, వడ్లమూడి అప్పారావు, పొట్టి సత్యనారాయణ, పెద్దకూరపాడు జర్నలిస్టులు దాసరి విజయ బెన్నీ బాబు, భూపతి హనుమయ్య, గోగులపాటి దాసు, షేక్ నజీర్, అనిల్, పూర్ణచంద్ తదితరులు పాల్గొన్నారు. ఈ విషయమై వదలక కృషి చేస్తున్న ఎం.పి. శ్రీకృష్ణదేవరాయలుకు పెద్దకూరపాడు నియోజకవర్గ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటేశ్వర్లుకి నివాళులు అర్పించిన ఎంఎల్ఏ ప్రత్తిపాటి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట నియోజక వర్గం, రూరల్ మండలంలోని, గోవింద పురం గ్రామానికి చెందిన బాచినేని వెంకటేశ్వర్లు మృతి చెందడం జరిగింది, వారి పార్థివదేహాన్ని సందర్శి ంచి నివాళులు అర్పించి, అనంతరం వారి కుటుంబసభ్యులను పరామర్శించిన, చిలకలూరి పేట నియోజకవర్గ శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్ కరిముల్లా, మండల పార్టీ అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, గ్రామ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత ఇసుక హామీని మరిచిన కూటమి ప్రభుత్వం

### భవన నిర్మాణ కార్మికులకు ఉపాధి కల్పించాలి



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :** ఉచిత ఇసుకంటూ ఆర్భాటంగా ప్రకటించిన కూటమి ప్రభుత్వం మాట నిలబెట్టుకోలేదని, ఇసుక లేకపోవడంతో కార్మికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఈ వేరకు గురువారం ముప్పాళ్ళ తహశీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ లక్ష్మీప్రసాద్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కార్మిక సంఘం నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి 100 రోజులు పూర్తి చేసుకున్నా హామీల అమలులో జాప్యం జరుగుతుందన్నారు. ఉచిత ఇసుక నిర్మాణ రంగానికి లభించకపోవడంతో అధిక ధరకు కొనుగోలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. పనులు లేకపోవడంతో కార్మికులు పడుతున్న కష్టాన్ని గమనించి వారికి ఉపాధి కల్పించాలని కోరారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి బాలకృష్ణ, చింతపల్లి నాగమల్లేశ్వరరావు, అమరలింగేశ్వరరావు, జాలయ్య తదితరులు ఉన్నారు.

## స్వర్ణ వెంకటేశ్వర్లుపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీకేసు నమోదు..



**నరసరావుపేట మేజర్ న్యూస్ :** వినుకొండ నియోజకవర్గం నూజెండ్ల మండలం తంగిరాల గ్రామస్తుడు, టీడీపీ కార్యకర్త వినుకొండ కొండయ్యను కులం పేరుతో దూషించి బూతులు తిట్టి భయబ్రాంతులకు అదే గ్రామానికి చెందిన స్వర్ణ వెంకటేశ్వర్లు ఆయన బంధువులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేయాలని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక నరసరావుపేటలోని డీబీహెచ్ పీయస్ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రమేష్ కుమార్ మాట్లాడుతూ గత 14 ఏళ్ళుగా ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ ఒకటలో ఒక ఎకరం 30 సెంట్లలో వినుకొండ కొండయ్య పొగాకు పంటను పండిస్తూ జీవనం సాగిస్తున్న క్రమంలో గత నెల 28వ తేదీన వినుకొండ కొండయ్య పొలంలో వ్యవసాయం చేస్తున్న క్రమంలో తంగిరాల గ్రామానికి చెందిన స్వర్ణ వెంకటేశ్వర్లు వినుకొండ కొండయ్య వద్దకు వెళ్ళి అతను పొగమొక్కలు తమ కుటుంబ సభ్యులతో నాటిస్తుండగా కులం పేరుతో దూషించి భయబ్రాంతులకు గురిచేసి వినుకొండ కొండయ్య కుటుంబ సభ్యులు నాటిన పొగ మొక్కలను ట్రాక్టర్ తో దున్ని పంటనాశనం చేసిన స్వర్ణ వెంకటేశ్వర్లు అతని కుటుంబ సభ్యులపై గతనెల 28వ తేదీన స్థానిక ఐనవోలు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ జరిగిన ఘటనపై ఐనవోలు ఎస్ ఐ ఇంతవరకు కేసు నమోదు చేయకపోవడం బాధాకరమని తక్షణమే పోలీస్ ఉన్నతాధికారులు ఘటనపై స్పందించి నిందితులపై కేసునమోదు చేయించి బాధితునికి న్యాయం చేయాలని రమేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దూపాటి శామ్యూల్, వినుకొండ కొండయ్య పాల్గొన్నారు.

## మార్పుకోసం కవిత్వాన్ని వెలువర్తిస్తున్న కవయిత్ర సునీత

### పుస్తకావిష్కరణ సభలో కవులు, సాహితీ విమర్శకులు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** వర్తమాన పరిస్థితులను తన కవిత్వంలో నిమిడికృతం చేసి, సమాజంలో మార్పు కోసం సరళమైన శైలీలో కవిత్వాన్ని వెలువరిస్తున్న కవయిత్రి గంగవరపు సునీత అని పలువురు సాహితీవేత్తలు, కవులు ప్రశంసించారు. పట్టణంలోని పెన్షనర్స్ అసోసియేషన్ హాలులో శుక్రవారం గంగవరపు సునీత రచించిన మరో గబ్బిలం కవితాసంపుటిని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పలువురు కవులు, సాహితీ విమర్శకులు మాట్లాడుతూ నాటి జాషువా గబ్బిలం వెలువరిస్తే, దానికి కొనసాగింపుగా కవి ఎండ్లూరి సుధాకర్ కొత్త గబ్బిలం వెలువరించారని, ప్రస్తుత సమాజంలో ఉన్న అన్ని అంశాలను తడుముతూ సునీత మరో గబ్బిలం వెలువరించటం అభినందనీయమన్నారు. మాదిగల సామాజిక సాంస్కృతిక జీవితాన్ని తన కవితల్లో ఇముడించిన సునీత, సామాన్య ప్రజల భాషలో కవిత్వం రాయడం విశేషమన్నారు. సునీత కవిత్వంలో జీవితంలోని అన్ని అంశాలను సృజించారని ప్రశంసించారు. సభకు ప్రముఖ కవి ఆదూరి వెంకటరత్నం అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ప్రముఖ సాహితీ విమర్శకులు గుంటూరు లక్ష్మీనరసయ్య హాజరయ్యారు. పుస్తక సమీక్షను డాక్టర్ పీవీ సుబ్బారావు నిర్వహించగా కవులు, సాహితీ విమర్శకులు పొనుగోటి కృపాకర్, విడదల సాంబశివరావు, బద్దిపూడి జయరావు, పొత్తురు సీతారామ రాజు, దుగ్గన పల్లి ఎజ్రాశాస్త్రి, నూకతోటి రవికుమార్, ఉసురుపాటి బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

## చిలకలూరిపేట మండల రెవెన్యూ సర్వేయర్‌గా యద్దనపూడి ప్రసాదు



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** చిలకలూరిపేట మండల రెవెన్యూ సర్వేర్‌గా శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించిన యద్దనపూడి ప్రసాద్ గతంలో చిలకలూరిపేటలో పనిచేసిన అనుభవం ఉండడంతో సాధారణ బదిలీ తిరిగి మరల చిలకలూరిపేట మండలానికి బదిలీ కావడం జరిగింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం సర్వేర్ ప్రసాద్ మాట్లాడుతూ మండలంలోని సిబ్బందినీ కలుపుకుని పోతూ మండలంలోని సమస్యలను పరిష్కరించి మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

## నిశ్చితార్థ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ దంపతులు



**చిలకలూరిపేట మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ కన్వెన్షన్ నందు జరుగుతున్న పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, మాజీ కౌన్సిలర్ మాజేటి నరేంద్ర బాబు కుమారుని వివాహ నిశ్చయ తాంబూలాల వేడుకల కార్యక్రమము లో పాల్గొని కాబోయే నూతన వధూవరులు సాయి గణేష్ చక్రవర్తి వెంకటలక్ష్మి హారికలను శాసన మండలి సభ్యులు మర్రి రాజశేఖర్ , మర్రి లలితమ్మ , సోమేపల్లి వెంకటసుబ్బయ్య , సోమేపల్లి వాసు ఆశీర్వదించారు.వీరికి పొట్టి శ్రీరాములు ,కృష్ణుడు , పెన్నా సాంబశివరావు ,గట్టా రమేష్ సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గేరా లింకన్,కరిముల్లా , షేక్ బక్షు , షేక్ గౌస్ , పఠాన్ నజీర్ , జల్లెడ గణేష్ తదితరులు పాల్గొని వారిని ఆశీర్వదించారు.

# పెద్దిరెడ్డి సుధారాణిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి : జనసేన



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కుమార్తెలపై సోషల్ మీడియాలో అసభ్యకరమైన పోస్టులు పెట్టిన వైసిపి సోషల్ మీడియా కార్యకర్త పెద్దిరెడ్డి సుధారాణిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని చిలకలూరిపేట అర్బన్ సీఐ రమేష్ ని జనసేన పార్టీ నాయకులు శుక్రవారం కలిసి ఫిర్యాదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జనసేన పార్టీ చిలకలూరిపేట సమన్వయకర్త తోటరాజ రమేష్ మాట్లాడుతూ రాజకీయంగా ఎదుర్కోలేక వైఎస్ఆర్సిపి నాయకులు జనసేన పార్టీ అధినేతపై, కుటుంబ సభ్యులపై అసభ్యకరమైన పోస్టులు పెడుతున్నారని అన్నారు. గత ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ కూటమి కట్టడంలో కీలక పాత్ర పోషించి నందుకు, వైసిపి పార్టీ దారుణమైన ఓటమికి కారణం ను తట్టుకోలేక ఈ విధంగా అసభ్యకరంగా పోస్టులు పెడుతున్నారని విమర్శించారు. వీటిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు మునీర్ హసన్, చిలకలూరిపేట మండల అధ్యక్షులు పఠాన్ ఖాదర్ బాషా, అచ్చుకోల బ్రహ్మ స్వాములు, మండల నేని చరణ్ తేజ, లీలా కిషోర్, కురపాటి శివశంకర్, సాంబ, రాజేష్ వీర మహిళలు పెద్దింటి సుమలత, అమరేశ్వరి, లక్ష్మీ ప్రసన్న, కోటేశ్వరమ్మ, సరళ, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# పిల్లి మాణిక్యరావు, రవినాయుడుకు ప్రత్తిపాటి అభినందనలు





**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** నవయువకుడైన రవినాయుడుకి నామినేటెడ్ పదవి అవకాశం కల్పించడం తెలుగుదేశం పార్టీలో యువతకు పెరుగుతున్న ప్రాధాన్యతకు నిదర్శనమన్నారు మాజీమంత్రి, చిలకలూరిపేట ఎమ్మె ల్యే ప్రత్తిపాటి పుల్లారావు. యువతకు భవిష్యత్తులో మంచి అవకాశాలు రావాలి, క్రీడల పట్ల మంచి ప్రోత్సాహం ఇవ్వాలనే ఉద్దేశంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు రవినాయుడుకు శాప్ ఛైర్మన్ బాధ్యతలు అప్పగించారన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శాప్ ఛైర్మన్‌గా అనిమిని రవినాయుడు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు హాజరై ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. రవినాయుడుకు పుష్పగుచ్ఛం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రత్తిపాటి మాట్లాడారు. యువతలో ఉత్సాహం, ప్రోత్సాహం అందించడానికి ఎవరైతే సరిగ్గా సరిపోతారో అలాంటి సమర్థుడైన రవినాయుడును శాప్ ఛైర్మన్‌గా ఎంపిక చేయడం జరిగిందన్నారు. యువగళం పాదయాత్ర తర్వాత రవినాయుడు అంటే రాష్ట్రంలో తెలియని వారు ఎవరూ ఉండరని పార్టీకి ఆయన చేసిన సేవల్ని కొనియాడారు. శాప్ ఛైర్మన్ అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రోత్సహించే అత్యున్నతమైన పదవిని రవినాయుడుకు ఇచ్చారని, తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అతడి భుజస్కంధాలపై పెద్ద బాధ్యత పెట్టిందన్నారు. కేంద్రం నుంచి నిధులు తీసుకురావడంలో గానీ రాష్ట్రంలో సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ను ఒప్పించి నిధులు కేటాయించేలా చూస్తారని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. క్రీడలు, యువతను ప్రోత్సహించే దాంట్లో రవినాయుడు తప్పకుండా విజయవంతం అవుతారని, భవిష్యత్తులో ఇంకా మరెన్నో పదవులు అధిరోహించే చిత్తశుద్ధి, నిబద్ధత కలిగిన నాయకుడు రవినాయుడు అన్నారు. అంతకుముందు తాడేపల్లిలో లెదర్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన పిల్లి మాణిక్యరావును కలిసి అభినందనలు తెలిపారు.

## తహసీల్దార్ కార్యాలయంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫొటోల ఏర్పాటు



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికల్లో జనసేన, టిడిపి, బిజెపి కూటమిగా ఏర్పడి పోటీ చేసి ఘనవిజయం సాధించి అధికారం చేపట్టిందని నియోజకవర్గ జనసేన నాయకులు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో పాటు ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని జీవో విడుదల చేసిందన్నారు. నసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, నరసరావుపేట ఇంచార్జి సయ్యద్ జిలాని ఆధ్వర్యంలో తహసిల్దార్ కార్యాలయంలోని అధికారు లకు చెప్పి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ చిత్రపటాలను తహసీల్దార్ కుర్చీ వెనక ఏర్పాటు అయ్యేలా చేసామన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు షేక్ ఆర్రుఫ్, జనసేన పార్టీ అధికార ప్రతినిధి, అచ్చుల సాంబశివరావు రొంపిచర్ల మండల అధ్యక్షులు, తెడ్ల వెంకటేశ్వర్లు, కృష్ణంశెట్టి ఏడుకొండలు, గురజాల వాసు, కటారి హేమంత్, ఆళ్ల శ్రీకాంత్, జమ్ముల వినోద్, చిందుకూరి శ్రీనివాసరావు , నక్క గోపి తదితరులు పాల్గొన్నారు.

## విధులకు హాజరు కావద్దనడం అన్యాయం: సిలార్



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట మున్సిపాలిటీలోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులను అధికారులు ఎటువంటి కారణాలు లేకుండా విధులకు హాజరు కావద్దని చెప్పడం అన్యాయమని పల్నాడు జిల్లా మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) జిల్లా గౌరవఅధ్యక్షులు సిలార్ మసూద్ అన్నారు. మున్సిపల్ వర్కర్స్ స్థానిక మున్సిపల్ కర్యాలయం వద్ద శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అధికారులు చెప్పిన విధులను ఎటువంటి లోపాలు లేకుండా విధులను నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ సిబ్బందినీ వేధించడం గత రెండు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడం దుర్మార్గమన్నారు. మున్సిపల్ కమిషనర్ కలగజేసుకొని విధులు నిర్వహిస్తున్న కార్మికులను విధుల్లో కొనసాగించి వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చెశారు. ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు.. రెండో రోజు ధర్నా కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఇంజనీరింగ్ విభాగం అధ్యక్షులు షేక్ చిన్న అల్లాబక్షు, షేక్ మహబూబ్ సుభాని, శివరాత్రి రమాదేవి, పోలూరి రమణ, షేక్ సైదా, షేక్ మహబూబ్ సుభాని, బత్తుల నాగమల్లేశ్వరి, అక్కి పద్మ, షేక్ సైలు, ఎం దీపిక తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ అశోక్ కుమార్ జన్మదిన వేడుకలు..



**పిడుగురాళ్ళ మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సమీపాన గల పల్నాడు ఓయాసిస్ లో మంద సుధీర్ ఆధ్వర్యంలో పల్నాడు హాస్పిటల్స్ అధినేత డా”అశోక్ కుమార్ కి కేక్ కటింగ్ చేసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గురజాల నియోజకవర్గ సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన బస్సులను ప్రారంభించిన ఎంఎల్ఏ ప్రత్తిపాటి




**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** గడిచిన అయిదేళ్ల పాలనలో జగన్ రెడ్డి షెడ్డుకు చేర్చిన ప్రజారవాణ వ్యవస్థను ప్రజాప్రభుత్వంలో సీఎం చంద్రబాబు బ్రాండ్‌న్యూగా మార్చుతున్నారని హర్షం వ్యక్తం చేశారు చిలకలూరిపేట ఆర్టీసీ డిపో పరిధిలో 4 కొత్త బస్సులను శుక్రవారం ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు జెండా ఊపి ప్రారంభించారు. 2 ఇంద్ర, 2 పల్లె వెలుగు బస్సులు అందుబాటులోకి వచ్చాయి. బస్సులో కొంతదూరం ప్రయాణించి ప్రయాణికు లతో మాట్లాడారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన ఎక్కువకాలం తిరిగి సమయం ముగిసిన బస్సులను తొలగించి అధునాతన వాటిని ప్రవేశపెట్టడం ద్వారా ప్రజలు కాలుష్యం, అనారోగ్యాల బారినపడకుండా చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. అందుకోసమే రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ ద్వారా కొన్ని బస్సులు, అద్దె ప్రాతిపదికగా కొన్ని బస్సులు ప్రవేశ పెడుతున్నారని అన్నీ కూడా బ్రాండ్ న్యూ అని తెలిపారు. అందులో భాగంగానే బీఎస్-6 బస్సులను ఒక్కొక్కటి రూ.కోటి విలువచేసే ఇంద్ర బస్సులు రెండింటిని చిలకలూరిపేట డిపోలో ప్రారంభించామన్నారు. గతంలో 2 బస్సులను ప్రారంభించామని, 2 పల్లెవెలుగు బస్సులు కూడా ప్రారంభించామని, మొత్తం 6 బస్సులు చిలకలూరిపేట డిపోకే రావడం జరిగిందన్నారు. ఇంకా మరికొన్ని బస్సులు వచ్చే అవకాశం ఉందన్నారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేవిధంగా, కాలుష్యం లేకుండా రాష్ట్రవ్యాప్తంగా వందలాది కొత్త బస్సులు అందుబాటులో వచ్చాయన్నారు. వీటి సాయంతో నిర్దేశిత గమ్య స్థానాలకు సమయానికి ప్రయాణికులను సురక్షి తంగా చేర్చేందుకు ఆర్టీసీ వీలు చిక్కుతుందన్నారు. సేఫ్ జర్నీ అంటే ఆర్టీసీ అని రాష్ట్ర ప్రజలంతా భావిస్తున్నారని, దీన్ని సద్విని యోగం చేసుకోవాలని ప్రజలను కోరుతున్నాం అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఆర్టీసీ పూర్తిగా నిర్వీర్యమైందని, ఆర్టీసీని పూర్తిగా ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవలందించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

## గాయత్రీ మాతకు భక్తుల పూజలు



**పెదకూరపాడు మేజర్ న్యూస్ :** దసరా మహోత్సవాలలో రెండవరోజు శ్రీ గాయత్రీ మాతకు భక్తులు పూజలు చేశారు. పెదకూరపాడు మండల పరిధిలోని 75త్యాళ్ళూరు గ్రామంలో శ్రీ వీరాంజనేయ స్వామి దేవాలయంలో శ్రీ అయోధ్య స్వామి ఆలయంలో శ్రీకాశీ అన్నపూర్ణ విశ్వేశ్వరస్వామీ ఆలయంలో శుక్రవారం శ్రీ గాయత్రీ మాతకు, లలితా సహస్ర నామాలతో కుంకుమార్చన చేశారు. తదనంతరం మహా నివేదన, మహా హారతి సమర్పించారు. విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. కుంకు మార్చనలో పాల్గొనడం ఎంతో సుకృతమని మహిళలు ఆనందం వ్యక్తం చేశారు.

## సనాతన ధర్మం కోసం దీక్ష చేస్తున్న ఉపముఖ్యమంత్రి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** సనాతన ధర్మం పరిరక్షణ కోసం ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్న జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ శుక్రవారం పవన్ కళ్యాణ్ దీక్షకు మద్దతుగా చిలకలూరిపేట నియోజకవర్గంలోని ఎడ్లపాడు మండలం బోయపాలెం గ్రామంలో వేంచేసి ఉన్న పార్వతి దేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించిన చిలకలూరిపేట జనసేన పార్టీ సమన్వయకర్త తోటరాజ రమేష్. ఈ కార్యక్రమంలో అమ్మవారికి కుంకుమార్చన దీపాలంకరణ చేసి అమ్మవారి భక్తులతో భజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొని తల్లి పార్వతి దేవి అమ్మవారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాజా రమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ప్రాయశ్చిత్త దీక్షను గురువారం తిరుమలలో విరమించారని, సనాతన ధర్మ పరిరక్షణ, వారాహి డిక్లరేషన్ లాంటి కీలక అంశాలపై ప్రసంగించడం జరిగిందని అన్నారు. పవన్ కళ్యాణ్ ప్రసంగాన్ని, అందులో ప్రస్తావించిన అంశాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి సనాతన ధర్మాన్ని పరిరక్షించాలని రాజా రమేష్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొన్నారు.

## ఐదేళ్ల పాటు మద్యం పేరుతో వైసీపీ దోపిడి



**చిలకలూరిపేట, మేజర్ న్యూస్ :** వైసీపీఐ ప్రభుత్వం ఐదు సంవత్సరాల్లో మద్యం పేరుతో తెరతీసిన దోపిడీకి తెరపడిందని జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర కో-కన్వీనర్ పెంటేల బాలాజి చెప్పారు. శుక్రవారం ఆయన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బాలాజి మాట్లాడుతూ దశల వారీగా మద్యం నిషేధిస్తామని చెప్పిన గత వైసీపీ ప్రభుత్వం మాట తప్పిందని, పైగా ప్రభుత్వ దుకాణాలు ఏర్పాటు చేసి నాసిరకం మద్యం విక్రయాలకు తెరతీసిందన్నారు. బ్రాండెడ్ మద్యం అందుబాటులో ఉంచలేదని, ‘జే’ బ్రాండ్ల పేరిట నాణ్యతలేని మద్యాన్ని అంట గట్టి.. ఇష్టాను సారంగా ధరలు పెంచేసి మందుబాబులను దోచుకున్నారని, వారి ప్రాణాలతో సైతం చెలగాటమాడారని గుర్తు చేశారు. ప్రతిపక్షాలు, ప్రజలు గగ్గోలు పెట్టినా వెనక్కి తగ్గలేదన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 6 రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలు, మద్యం ధరలు, నాణ్యతపై అధ్యయనం చేసి నూతన విధానానికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు.

## అమ్మ వారికీ ప్రత్యేక పూజలు చేసిన సుబ్బారాయగుప్త



**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేట పట్టణ్ణంలోని పట్టాభి రామ స్వామి దేవాలయంలో దసరా నవ రాత్రుల ఉత్సవాలు రెండవ రోజైన శుక్రవారం వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా నవరాత్రుల ఉత్సవాలాల్లో భాగంగా ఆలయంలో ఏర్పాటు చేసిన అమ్మ వారిని మున్సిపల్ మాజీ చైర్మన్ మరియు ఆలయ ధర్మకర్త నాగసరపు సుబ్బారాయగుప్త దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తుల అమ్మ వారిని దర్శించుకొని పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## ఆచార్య సరస్వతీ రాజు అయ్యర్ కు అరుదైన గౌరవం



**పెదకాకాని మేజర్ న్యూస్ :** ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ అండ్ సోషల్ వర్క్ డిపార్ట్‌మెంట్ ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డ్ మెంబర్‌గా నియమితులయ్యారు. ఈమేరకు ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్ ను నియమిస్తూ అమెరికాలోని లైఫ్ బోట్ ఫౌండేషన్ సేఫ్ గార్డెన్ హ్యూమానిటీ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మిస్టర్ ఎరిక్ క్లీన్ సమాచారం పంపారు. లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డు మెంబర్‌గా గ్లోబల్ లింకేజ్ చేసినందుకు ప్రొఫెసర్ సరస్వతి రాజు అయ్యర్‌ను శుక్రవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.గంగాధరరావు అభినందించారు. ఇది ఆమెకు మాత్రమే కాకుండా యూనివర్సిటీకి కూడా అరుదైన గౌరవం అని అన్నారు. లైఫ్‌బోట్ ఫౌండేషన్ – సేఫ్‌గార్డింగ్ హ్యూమానిటీ అనేది 2002లో గార్డ్‌నెర్‌విల్లే, నెవాడా, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా కేంద్రంగా స్థాపించబడిన లాభాపేక్షలేని ఒక ప్రభుత్వేతర సంస్థ. అలాగే ప్రపంచ విపత్తు ప్రమాద నివారణకు అంకితం చేయబడింది. టెక్నాలజీ జర్నలిస్ట్ ఆష్లీ వాన్స్ లైఫ్ బోట్‌ను "కొన్ని తీవ్రమైన విపత్తు సాంకేతిక-సంబంధిత సంఘటనల నుండి ప్రజలను రక్షించడానికి ప్రయత్నించే లాభాపేక్ష రహిత సంస్థ" అని వర్ణించారు. లైఫ్‌బోట్ ఫౌండేషన్ అడ్వైజరీ బోర్డ్‌లో 1986 సాహిత్యంలో నోబెల్ గ్రహీత వోల్ సోయింకా, 1993 మెడిసిన్‌లో నోబెల్ గ్రహీత రిచర్డ్ రాబర్ట్స్, 2002 ఆర్థిక శాస్త్రాలలో నోబెల్ గ్రహీత డేనియల్ కాహ్నెమాన్ లు ఉన్నారు. తనపై నమ్మకంతో బోర్డు మెంబర్ గా నియమించినందుకు సరస్వతి రాజు అయ్యర్ లైఫ్ బోట్ ఫౌండేషన్ కు ధన్యవాదాలు తెలిపారు. శక్తివంచన లేకుండా సంస్థ నిర్వహించే కార్యక్రమాలలో తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

## గాయత్రీ దేవి అలంకారములో శ్రీ భ్రమరాంబ అమ్మవారు



**పెదకాకాని మేజర్ న్యూస్ :** శ్రీ మల్లేశ్వర స్వామి వారి దేవస్థానములో దసరా నవరాత్రుల 2 రోజు శ్రీ గాయత్రీదేవి అలంకారములో భ్రమరాంబ అమ్మవారు భక్తులను అనుగ్రహించినారు. నవరాత్రులు పర్వదినములలో వివిధ ప్రత్యేక రూపములలో శ్రీ భ్రమరాంబ అమ్మవారు భక్తులకు దర్శినమిస్తారని ఆలయ ఉపకమీషనరు గోగినేని లీలాకుమార్ తెలిపారు. ఉభయదాతలు దసరా ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. నవరాత్రి ఉత్సవములు 2వ రోజు ఉదయం గం. 5.00 సుప్రభాతసేవ, హారతులు, గం. 10.00లకు విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య, ప్రాశన, మహన్యాస పూర్వక ఏకాథ రుద్రాభిషేకములు, నవావరణార్చనలు జరిగాయి. సాయంత్రం గం.5.00లకు శ్రీ భ్రమరాంబ అమ్మవారికి కుంకుమార్చనలు, గం. 6.00లకు హారతులు, ఆలయ ప్రదక్షిణ, భక్తులకు తీర్థ ప్రసాద వినియోగము జరిగినవి. ఆలయ యాగశాల నందు చండీ, రుద్ర హెూమములు భక్తులు జరిపించుకున్నారు. శుక్రవారము సాంస్కృతిక కార్యక్రమములో భాగముగా పి.వి.ఎ.ప్రసాద్, విజయవాడ వారిచే భక్తిరంజని, శ్రీ వాణిభాగవతారిణి, విజయవాడ వారిచే హరికథ కాలక్షేపం, ప్రఖ్య చిల్డ్రన్స్ ఆర్ట్స్ థియేటర్, తెనాలి వారిచే కూచిపూడి నృత్యం, శ్రీ శ్రీనివాస చైతన్య కళా నాట్యమండలి, గుంటూరు వారిచే శ్రీ కనకదుర్గా అమ్మవారి చరిత్ర మొదల్కైన కార్యక్రమములు భక్తులను కనువిందు చేసినాయి.

## నాకాబందీలో 92 వాహనాలు సీజ్

**గుంటూరు క్రైం, మేజర్ న్యూస్:** గుంటూరు ఈస్ట్ సబ్ డివిజన్ లో నాకాబందీ సందర్భంగా పోలీసులు 92 ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. సబ్ డివిజన్ పరిధి లో గురువారం రాత్రి లాలాపేట స్టేషన్ పరిధి నల్లచెరువు, కొత్తపేట పోలీస్ స్టేషన్ లిమిట్స్ నెహ్రూ నగర్, పాత గుంటూరు పరిధి పొన్నూరు రోడ్డులో వాహనాలను తనిఖీ చేశారు. ఈస్ట్ సబ్ డివిజన్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో సిఐలు, ఎస్ఐలు, స్పెషల్ బ్రాంచ్ అధికారులు వాహనాలకు సంబంధించి పత్రాలను తనిఖీ చేశారు. సరైన పత్రాలు లేని వాహనాలను గుర్తించి స్టేషన్కు తరలించారు. సీజ్ చేసిన వాహనదారులు తమ వాహనానికి సంబంధించిన పత్రాలను తీసుకొని పోలీస్ పెరేడ్ గ్రౌండ్ కు వెళ్లాల్సి ఉంది. అక్కడ ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు పత్రాలు చూపించి తమ వాహనాలను తీసుకొని వెళ్లవచ్చునని ఈస్ట్ డిఎస్పి అబ్దుల్ అజీజ్ విలేకరులకు తెలిపారు. పత్రాలు లేని వాహన యజమానులు నిబంధనల ప్రకారం అపరాధ రుసుం చెల్లించాల్సి ఉందని డి.ఎస్.పి వివరించారు.

# ఎంఎస్ఎంఈ ద్వారా యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు

- ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
- నిరుద్యోగ యువతకు ఎంఎస్ఎంఈ తోడ్పాటు
- రాష్ట్ర అభివృద్ధికి.సీఎం దార్శనీకత, పవన్ నిజాయితీ దోహదం
- ప్రాయశ్చిత్తం అంటే అవగాహన లేని వైసీపీ నాయకులు
- ఎంఎస్ఎంఈ అభివృద్ధి సంస్థ చైర్మన్ గా తమ్మిరెడ్డి శివశంకర్ బాధ్యతల స్వీకరణ



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో** నిరుద్యోగ యువతకు విస్తృత ఉపాధి అవకాశాలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని సూక్ష్మ, చిన్న,మధ్యతరహా పరిశ్రమల అభివృద్ధి సంస్థ(ఎంఎస్ఎంఈ డీసి) చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్రావు అన్నారు. శుక్రవారం విజయవాడ ముత్యాలంపాడు లోని ఎంఎస్ఎంఈ ప్రధాన కార్యాలయంలో ఎంఎస్ఎంఈ డీసి చైర్మన్ గా శివశంకర్రావు పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ఆశజూపి వారిని దారుణంగా మోసగించిందన్నారు.ఎంఎస్ఎంఈ ద్వారా యువతను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దేలా ప్రణాళికలు సిద్ధం చేస్తామన్నారు.ఉద్యోగాలంటే కేవలం ప్రభుత్వ ఉద్యోగాలనే భానన నుండి నిరుద్యోగ యువత ఎంఎస్ఎంఈ ద్వారా అందించే ప్రోత్సాహకాలు అందిపుచ్చుకోని స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీల్లో భాగంగా కూటమి ప్రభుత్వం యువతకు 20 లక్షల ఉద్యోగాలు కల్పనకు ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందన్నారు. అందులో భాగంగా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా యువతకు నైపుణ్య శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తోందని స్పష్టం చేరు. ఎంఎస్ఎంఈ పై తనకు సమగ్ర అవగాహన ఉందన్నారు.దేశంలో ఏడవ స్థానంలో ఉన్న ఎపి ఎంఎస్ఎంఈని అత్యున్నత స్థానానికి తీసుకెళ్ళేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. తన పై ఎంతో నమ్మకముంచి కీలకమైన ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ గా నియమించిన సీఎం చంద్రబాబు నాయుడికి, డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ,సర్ఫ్ శాఖ కొండపల్లి శ్రీనివాస్, ఎంపి కొలిశెట్టి అప్పలనాయుడు,యలమంచిలి ఎమెల్యే సుందరపు విజయ్ కుమార్,జనసేనపార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు,జనసేన నేతలు అజయ్ వర్మ ఠాకూర్,రావుల రాజేంద్ర ప్రసాద్,కొప్పురావూరి అమరాలింగయ్య,దళవాయి భార్గవ్ తదితరులు శివశంకర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎంఎస్ఎంఈ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. సుదర్శన్ బాబు , ఏ ఓ రంగారావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**ప్రాయశ్చిత్తం అంటే అవగాహన లేని వైసీపీ నేతలు**

బూతులు మాట్లాడే వైసీపీ నాయకులకు ప్రాయశ్చిత్తం అంటే ఏమిటో తెలియదు. డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షపై విమర్శలు తగదు. ఎన్నికల్లో వైసీపీ నాయకులకు ప్రజలు గుణపాఠం చెప్పినా వారికి బుద్ధి రాలేదు.

## అర్హులందరికీ పక్కా ఇళ్ళు అందాలి

- గృహ అప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక
- గృహ నిర్మాణానికి దాతల సాయం తీసుకోండి
- గృహ నిర్మాణ సంస్థ అధికారులతో పెమ్మసాని



**గుంటూరు జిల్లా మేడి దినపత్రిక సూర్య బ్యూరో :** "అర్హులైన ప్రతి పేదవానికి సొంతింటికల సాకారం చేయడమే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం. గృహ నిర్మాణ స్కీముకు సంబంధించి దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి ప్రతినిధులను ఈ నెల 21, 22 తేదీల్లో గుంటూరుకు ఆహ్వానిస్తున్నాం." అని గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్స్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. గుంటూరులోని ఎంపీ కార్యాలయంలో గృహ నిర్మాణ శాఖ అధికారులతో పెమ్మసాని శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పెమ్మసాని మాట్లాడుతూ గ్రామీణ యాప్ ద్వారా ఆంధ్రప్రదేశ్ లో గృహ లబ్ధిదారుల సర్వే చేపట్టనున్నట్లు వెల్లడించారు. దేశంలో వివిధ రాష్ట్రాల్లో గృహ నిర్మాణానికి సంబంధించి అమలవుతున్న టెక్నాలజీస్, కాస్ట్ ఎఫెక్టివ్ టెక్నాలజీ పై చర్చించి నూతన విధానాన్ని తీసుకురావాలని చెప్పారు. గృహ నిర్మాణానికి దాతల సాయం తీసుకోవాలన్నారు. లబ్ధిదారులు ఎంపికలో పూర్తి పారదర్శక పాటించాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ గృహ నిర్మాణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ రాజబాబు, చీఫ్ ఇంజనీర్ జయ రామాచారి, సూపరిటెండెంట్ ఇంజనీర్ ప్రసాద్, గుంటూరు జిల్లా హౌసింగ్ హెడ్ శంకర్రావు డివిజన్ హెడ్ భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## సీపీడీసీఎల్ గుంటూరు సర్కిల్ ఎస్ఏవోగా రామిరెడ్డి కొనసాగింపు..



**గుంటూరు, కార్పొరేషన్:** ఏపీ సెంట్రల్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (సీపీడీసీఎల్)లో బదిలీల పర్వం కొనసాగుతోంది. ప్రస్తుతం గుంటూరు సర్కిల్ ఎస్ఏవోగా వ్యవహరిస్తున్న పాశం రామిరెడ్డినే తిరిగి అక్కడే కొనసాగేలా శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి సీపీడీసీఎల్ సీఎండీ పి.రవి ఉత్తర్వులు వెలు వరించారు. ఈ సందర్భంగా తెలుగునాడు యూనియన్ సర్కిల్ ఆఫీస్ యూనిట్ అధ్యక్షులు కొత్తపల్లి ఉమామహేశ్వరవు, కార్యదర్శి రాయపాటి సీతారామయ్య, సంఘం సభ్యులు గౌస్, శివాన్నారాయణ, అంజమ్మ, సాయి తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ముఖ్యమంత్రికి 1,75,000 అందజేసిన "స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్" సభ్యులు



**గుంటూరు, కార్పొరేషన్:** గత నెల వచ్చిన తుఫాను ద్వారా నష్టపోయిన విజయవాడ సింగ్ నగర్ ప్రాంత ప్రజలను ఆదుకునేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును "స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్" సభ్యులు శుక్రవారం కలసి లక్ష 75 వేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా స్నేహ పరిమళం వాకర్స్ అసోసియేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ టి రాము, గౌరవ అధ్యక్షులు డాక్టర్ రాజా సిద్ధార్థ, అధ్యక్షులు జి ఎస్ ఆర్ చౌదరి కార్యదర్శి త్రిపురమల్లు అశోక్ కుమార్ లు మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా 150 మంది వాకర్స్ స్నేహ పరిమళం సంస్థ ద్వారా పేద విద్యార్థులకు స్కాలర్షిప్లు, ప్రకృతి వైపరీత్యాల బారిన పడ్డ ప్రజలకు ఇతోదీకంగా ఆర్థిక సహాయం, అమ్మ చారిటబుల్ ట్రస్ట్ వంటి సంస్థలకు చేయూతను అందిస్తున్నట్లు వివరించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో సభ్యులు డి చౌడేశ్వర రావు, కె ఉదయ శంకర్, ఏ శివరామకృష్ణ, వెంకట రమణ, విఎల్ నరసింహారావు ఉన్నారు

## కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్



**గుంటూరు, కార్పొరేషన్:** మున్సిపల్ కమిషనర్ పులి శ్రీనివాసులు ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి ఒక మొక్కను అందించిన 56వ డివిజన్ కార్పొరేటర్ఆయిశెట్టి కనకదుర్గ శ్రీనివాస్ ఈ సందర్భంగా కమిషనర్ కి తెలియజేస్తూ నెహ్రూ నగర్ 56వ డివిజన్ లోని ప్రధానమైనటువంటి సమస్య సమస్య మోతిలాల్ నగర్ కి ముంపు ప్రాంతం లాగా తయారయ్యే అవకాశాలు పెద్ద ఎత్తున కనపడుతున్నాయి. దీని పరిష్కారం దిశగా వెంటనే మోతిలాల్ నగరకు ఆనుకుని ఉన్న మురికి వాగు కు ఇరువైపులా గోడ నిర్మించి వాటి పైభాగమున మూతలు అమర్చి మా డివిజన్ లోని మోతిలాల్ నగర్ వాసులను కాపాడవలసిందిగా కమిషనర్‌కి వినతి పత్రం అందించారు.